సూర్య
చిత్తూరు | తిరుపతి
శనివారం | 02 మార్చి 2024 | పేజీలు 11

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే...
# తొలి సంతకం ఏపీకి పదేళ్లు ప్రత్యేక హెూదా



చంద్రబాబు జగన్ తోడుదొంగలు ...
మోడీకి ప్రత్యేక హెూదాను తాకట్టు పెట్టారు
ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు
- పీసీసీ ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి

ఏపీలో కోమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీని బ్రతికించడానికి ఆ పార్టీ వలన ఏపీకి ప్రత్యేక హెూదా వస్తుందన్న దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి ఎస్ వి యు తారకరామా స్టేడియంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఏపీకి ప్రత్యేక హెూదా డిక్లరేషన్ న్యాయ సాధన బహిరంగ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం ఏపీకి ప్రత్యేక హెూదా పదేళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్**

మిగతా 2లో



## అక్రమంగా కలప రవాణా
# కనుమరుగవుతున్న పచ్చని చెట్లు

### మామూళ్ల మత్తులో అటవీశాఖ అధికారులు

**వి.కోట మేజర్ న్యూస్**

వి.కోట మండలంలో కలప రవాణా జోరుగా సాగుతుంది.కలప వ్యాపారులు బరితెగించి గ్రామీణ ప్రాంతాల్లోని పచ్చని చెట్లను కలప కోసం నరికి వేయిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని గుట్టలపై,గట్టులపై ఉన్న చింత చెట్లు, కానుక చెట్లు, మద్ది చెట్లు,నేరేడు చెట్లు, వేప చెట్లు మొదలగు వాటిని నరికి తమిళనాడు రాష్ట్రానికి,కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారు. దీనికి తోడు స్థానికంగా ఉన్న రంపం మిల్లులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పోయి ఎడారి వాతావరణం కనిపిస్తుంది. ఈ కారణంగా పర్యావరణం సమతుల్యత దెబ్బతింటున్నది చెట్లపై ఆవాసాలు ఏర్పరచుకుని ప్రకృతిలో భాగమైన పక్షులు కనుమరుగై పోతున్నాయి.చెట్లపై ఆధారపడిన మూగజీవాలు ఆహారం దొరక్క గ్రామీణ ప్రాంతాల్లోని పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. ఈ విధంగా అక్రమ కలప వ్యాపారుల వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాక పచ్చదనం పోయి వాతావరణంలో అసహజ మార్పులు కనిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్న వి.కోట మండలంలో ఉన్న ఫారెస్ట్ అధికారులు ఈ అక్రమ కలప రవాణాపై దృష్టి సారించడం లేదు

మిగతా 2లో

## ఉపాధిహామీ సోషల్ ఆడిట్‌లో
# నిగ్గుతేలని నిజాలు..!!



2లో..

## ప్రత్యేక హెూదా ఇస్తామని
# మాట తప్పిన బిజెపి



3లో..

# తొలిరోజే బియ్యం కాలి

### ఇంకా సగం కార్డులు మిగిలాయి
### బియ్యం లేక లబో దిబో మంటున్న ప్రజలు

2లో..



# జగనన్న విద్యా దీవెన ఆర్థిక సాయం
## 35502 మంది తల్లుల ఖాతాల్లో రూ.29.50 కోట్లు జమ
### జిల్లాలో 39368 మంది విద్యార్థులకు చేకూరిన లబ్ధి: జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన అక్టోబర్, డిసెంబర్ 2023 త్రైమాసికం కు చెందిన ఫీజు రీయింబర్స్మెంట్ ఆర్థిక సాయాన్ని 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరు స్తూ రూ. 708.68 కోట్లను కృష్ణా జిల్లా, పామర్రులో బట్టన్ నొక్కి అర్హులైన విద్యార్థులకు

6లో..



## రైతుల భూవివాదాల పరిష్కార దిశగా ఏ పి ల్యాండ్ టైట్లింగ్ చట్టం
### 2023 కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిద్ధార్థ జైన్

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూవివాదాల పరిష్కార దిశగా ఏ పి ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ను తీసుకొని రావడం జరింగిందని కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిద్ధార్థ జైన్ తెలిపారు.శుక్రవారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని సావేరి అతిథి గృహంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై అజయ్ కలామ్ గౌ. ముఖ్యమంత్రి సలహాదారు, సిద్ధార్థ జైన్ కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కలిసి రైతులు, రెవెన్యూ అధికారులు, అడ్వకేట్స్ , పోలీసు శాఖ వారి కి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

మిగతా 7లో

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే...
# తొలి సంతకం ఏపీకి పదేళ్లు ప్రత్యేక హోదా



ఇదే మైదానంలో ప్రమాణం చేసిన నాటి నేటి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆయన మాటలను మరిచి పోయి చంద్రబాబుకు మట్టి నీళ్లు ఇచ్చారని విమర్శించారు. చంద్రబాబు జగన్ తోడుదొంగలని, భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఏపీ ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని చెప్పారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి నడుస్తుందని తెలియజేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మోడీ కాదని కేడి అని అన్నారు. ఐదు కోట్ల ప్రజలను మోసం చేసిన ఘనత మోడీకి ఇటు చంద్రబాబు అటు జగన్ కు చెల్లుతుందన్నారు. చంద్రబాబు అమరావతిని సింగపూర్ చేస్తానని జగన్ ఒక రాజధాని కాదు ఏపీకి మూడు రాజధానులు కావాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. తల్లి లాంటి ఏపీని చంద్రబాబు జగన్ నిత్యం చంపుతున్నారని బాధపడ్డారు. ప్రత్యేక హోదా కలిగిన ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. జగన్ పులి కాదని పిల్లి అని విమర్శించారు. దమ్ముంటే బిజెపిపై పంజా విసురాలని సవాల్ విసిరారు. జగన్ మద్యాన్ని రాష్ట్ర ప్రజలు తాగి 20 శాతం మంది లివర్ రోగాన్ని గురై చనిపోతున్నారని తెలిపారు. ఇందిరమ్మ అభయ హస్తం పథకం ప్రకారం ప్రతి పేదింటికి నెలకు 5000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు సిపిఎం నేత గఫూర్ మాట్లాడుతూ బిజెపి అనగా బాబు జగన్ పవన్ కళ్యాణ్ లని విమర్శించారు. మత విద్యాసాలను రెచ్చగొట్టే పార్టీ బిజెపి అన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని నమ్ముతున్నామని తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేత మని నాయుడు మాట్లాడుతూ ఏపీలో జగన్మోహన్ రెడ్డి పాలనను చి కొడుతున్నారన్నారు. సిపిఐ నేత నారాయణ మాట్లాడుతూ మోడీ ఏపీకి తీరని అన్యాయం చేసి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మట్టి నీళ్లు చంద్రబాబు ముఖాన్ని కొట్టి వెళ్లిపోయాడని విమర్శించారు. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ సచిన్ పైలెట్ మాట్లాడుతూ షర్మిల రెడ్డి ఏపీకి సీఎం అయితే ప్రత్యేక హోదాను తెస్తుందని చెప్పారు. షర్మిల ఏపీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు పట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ మాట్లాడుతూ రాయలసీమ నుండి ఏడు మంది సీఎంలు వచ్చిన ఇప్పటికీ నేటికీ కరువు కాటకాలతో రాయలసీమ ఉందన్నారు. భవిష్యత్తులో తిరుపతి ఏపీకి రాజధాని అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్యేగా మంత్రిగా 14 ఏళ్లు సీఎంగా పనిచేశారని గుర్తు చేశారు. అయితే ఏపీ అభివృద్ధిని గురించి అటు చంద్రబాబు ఇటు జగన్ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నేతలు కార్యకర్తలు మహిళలు యువత ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు సిపిఐ సిపిఎం నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించండి
## వైఎస్ఆర్ పార్టీ మహిళా నేత బియ్యపు వాణి రెడ్డి



**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తొట్టంబేడు మండలం ఈదులగుంట, బంగారమ్మ కాలనీ ఎల్ఐసి కాలనీ, చిలకవారికండ్రిగా గ్రామలలో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు రెడ్డి భార్య బియ్యపు వాణి రెడ్డి కోరారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో 2 నెలలలో ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు, బియ్యపు శ్రీవాణి రెడ్డి గారికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాపులూరి సుబ్బయ్య, ఎంపీటీసీ మల్లికమ్మ భాస్కర్ రెడ్డి, కన్వీనర్ చెంగల్రాయులు, భాస్కర్ రెడ్డి, శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్, హరి నాయుడు, సందీప్, వినోద్, బోర్డు మెంబర్ రమ మరియు భాస్కర్, గంగాధరం, మాజీ సర్పంచ్ వరలక్ష్మి, బోర్డు మెంబర్ కాపులూరి మీనాక్షి మరియు వెంకీ,కాపులూరి రవి, ధర్మయ్య, రాజేష్, సుబ్రహ్మణ్యం,బూత్ కన్వీనర్ అశోక్, వేలూరు వెంకటస్వామి, వీర రాఘవయ్య, మాజీ సర్పంచ్ సిద్దయ్య, లోకేష్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, తులసమ్మ, నరసమ్మ, వెంకటమ్మా, ఈశ్వరయ్య, సునీత, మాత్తయ్య,మంగయ్య, శ్రీనివాసులు, శేషయ్య, పిఎసిఎస్ చైర్మన్ మణి నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, మాజీ బోర్డు మెంబర్ పెరమాలమ్మ అలయ్యా, జగదీశ్వర్ రెడ్డి, బాలయ్య, మురళి యాదవ్, చెంగల్రాయులు, మాబాషా, ప్రసాద్, చంద్రబాబు, సునీత, నరసింహ నాయుడు, భాస్కర్ నాయుడు, తిరుపాల్, పిల్లమెడు భాస్కర్ వీరరాఘవ స్వామి, మని, నెలవల ప్రసాద్, వెంగల్ రావు, సందీప్,షబ్బీర్ చింత రాజేంద్ర, సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**వి.కోట మేజర్ న్యూస్...**వి.కోట భారత్ నగర్ గంగమ్మ గుడి పక్కలో ఓ ఇంట్లో రాజా 20 అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.వ్యక్తి బైరెడ్డిపల్లి మండలం,చంద్రమాకుల పల్లికి చెందినవాడు అతడికి భార్య ఒక కొడుకు ఉన్నారు. ఇతడు వి.కోటలో కోళ్ల ఫారంలో పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. భారత్ నగర్ లో ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. కుటుంబ కలహాలతో చనిపోయి ఉంటారని స్థానికులు సమాచారం...సమాచారం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మొదటి రోజే బియ్యం అయిపోయాయి

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)...**మండలం లోని చారాల గ్రామ పంచాయతీ రేషన్ షాపు నెంబర్ 33 నందు దాదాపు 120 కార్డులున్నాయి.ఐతే మొదటి రోజు నిత్యవసర సరుకులు దాదాపు 40-50 కార్డులకు ఇచ్చారు.అప్పుడే బియ్యం అయిపోయాయి అనడం తో ప్రజలు నిరాశ చెందారు.ప్రతినెలా ఇదేతంతు జరగడం తో ప్రజలు కోపం తో రేషన్ డీలర్ అశోక్ పై గొడవకు దిగారు.ఈ విషయం పై గ్రామస్తులు స్థానిక గ్రామ రెవిన్యూ అధికారిని చరవాణి లో సంప్రదించగా ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.కావున సదరు రేషన్ షాపు డీలర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# అక్రమంగా కలప రవాణా-కనుమరుగౌతున్న పచ్చని చెట్లు

ప్రతిరోజు వీకోట మండలంలోని తూర్పు గ్రామాల నుండి టన్నులకొద్దీ కలప పట్టపగలే పట్టణ నడిబొడ్డున రవాణా అవుతున్నాయి. ఫారెస్ట్ ఠానా వి.కోట అంబేద్కర్ సర్కిల్ లో ఉన్నప్పుడు అక్రమ వ్యాపారం సాగేది కాదు ఇప్పుడు ఇక్కడున్న ఫారెస్ట్ ఠానాను కస్తూరి నగరంకు మార్చారు. పలమనేర్ రేంజ్ అధికారి ఆదేశాలతో అనధికారికంగా సిబ్బంది వీకోట మీదుగా వెళుతున్న అక్రమ కలప రవాణా దారుల నుండి వసూళ్లకు పాల్పడి జేబీలు నింపుకుంటున్నారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు వసూళ్ల మాయలో కలప కనుమరు గౌతున్నది. పట్టించుకునే వారే కరువయ్యారు. వీకోట ఫారెస్ట్ సెక్షన్ అధికారి పలమనేర్ రేంజ్ అధికారి కనుసన్నుల్లో అక్రమ వసూళ్లు జోరందుకున్నాయని మండలంలో జోరుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వీరి వ్యాపా రం మూడు పూలు,ఆరు ఫలాలుగా సాగిపోతుంది.ఇకనైనా ఫారెస్ట్ అధికారులు ఈ అక్రమ కలప పైన ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉపాధిహామీ సోషల్ ఆడిట్ లో నెగ్గుతేలని నిజాలు..!!

**కోట్లాది రూపాయల పనులు.. ఎనిమిది వేల రూపాయల రికవరీ కి ఆదేశం..!!... ఆడిట్ నిర్వహణ కోసం జాబ్ కార్డుకు రూ:200 వసూలు,..**

**కేవలం గంటలోనే మండల బహిరంగ సభ పూర్తిపై పలు అనుమానాలు... ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా.!?**



**రామచంద్రాపురం,మేజర్ న్యూస్...** రామచంద్రపురం మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంకు శ్రీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పైన గత వారం రోజులుగా జరిగిన సామాజిక తనిఖీ అంతా మోసం గురూ... అంటూ మండల ప్రజలు విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వలసలను నివారించడానికి ఉపాధి హామీ పనులను అమలు చేస్తూ ఉంది. ఉపాధి హామీ ఎనులలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా నియంత్రించడానికి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ తో గ్రామాలలో మస్టర్లను చేత పట్టుకొని ప్రతి కూలి ఇంటికి వెళ్లి పరిశీలిస్తారు. వారు గడిచిన సంవత్సరంలో ఎన్ని రోజులు ,ఎక్కడెక్కడ పనులు చేశారనే వివరాలు వారికి తెలిపి ,వారిని తీసుకుని వెళ్లి పనులలో రికార్డు ప్రకారం కొలతలను సేకరిస్తారు. సామాజిక తనిఖీ సందర్భంలో రికార్డులను అనుసరించి కూలీలు తెలిపిన వివరాలు సక్రమంగా లేకపోతే వాటిని తనిఖీ బృందం నమోదు చేసుకుని సదరు కూలీ నుంచి సంతకం తీసుకుంటారు. గ్రామ మంతా నిర్ణయించిన రోజులో తనిఖీ చేపట్టిన అనంతరం ఒకరోజు గ్రామస్థాయిలో బహిరంగ సభ నిర్వహించి జరిగిన పనులు, చోటు చేసుకున్న అవకవకలను వివరిస్తారు. అదేవిధంగా మండల స్థాయిలో అన్ని పంచాయతీల నుంచి సేకరించిన వివరాలను లోటుపాట్లను బహిర్గతం చేయటానికి బహిరంగ సభ ఏర్పాటు చేస్తారు. సామాజిక తనిఖీ పైన ఒకప్పుడు ప్రజలలో ఎంతో విశ్వాసం ఉండేది ఉపాధి సిబ్బంది పాల్పడిన అవినీతి లక్షలలో బయటపడేది. అవినీతి రహితంగా పనులు జరగటానికి సామాజిక తనిఖీ ఒక ఆయుధంగా పనిచేస్తూ ఉండేది. అలాంటిది ప్రస్తుతం పూర్తిగా లంచాలతో పక్క దారిన పడుతూ ఉండటం సర్వత్ర విమర్శలకు దారితీస్తూ ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను పక్కదారి పట్టిస్తూ సామాజిక తనిఖీకి వచ్చే బృందానికి వారి స్థాయిని బట్టి పెద్ద మొత్తాలను అప్పజెపుతూ, కట్టే కొట్టే తెచ్చే అన్న రీతిలో ఉపాధి సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆడిట్ ను పూర్తిచేసిన వైనం మండల ప్రజ లలో పలు అనుమానాలకు తావి స్తూ ఉంది. రామచంద్రాపురం మం డలంలో అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కోట్లాది రూపాయలతో చేపట్టబడ్డాయి. గంపగుత్తగా ఈ పనులలో ఉపాధి సిబ్బంది ఏపీవో సహాయ సహకారాలతో తమ చేతివాటం చూపారని కూలీలు వాపోతున్నారు. ఈ మోసాలను సోషల్ ఆడిట్లో బయట పడ నీకుండా ఉండటానికి ఉపాధి సిబ్బంది తమ పరిధిలోని ప్రతి జాబ్ కార్డు హోల్డర్ దగ్గర 100 నుంచి 200 రూపాయలు వరకు వసూ లు చేసి తనిఖీ బృందానికి మామూళ్లుగా ఇచ్చారని మండలమంతా వినిపిస్తున్నాయి. తనిఖీ బృందం మామూలు పుచ్చుకొని గ్రామాలలో తూతూ మంత్రంగా తనిఖీ చేశారని కూలీల వద్ద తెల్ల పేపర్లలో సంతకాలు పెట్టుకుని తరువాత తమకు నచ్చిన విధంగా రాసుకున్నట్టు సమాచారం.

**కష్టం ఒకరిది ఫలితం మరొకరిది:** ఎండలలో కష్టించి ఉపాధి పనులు చేపట్టే కూలీలకు అరాకొరవ మొత్తాలు అందుతున్నాయి. పనులు నిర్వహించే ఉపాధి సిబ్బందికి లక్షలాది రూపాయలు చేరుతున్నాయి. పనులకు వెళ్ళని వారి పేర్లు మస్టర్లలో నమోదు చేసి సిబ్బంది ఆ మొత్తాలను నొక్కేస్తున్నారు. బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా కూలీల వేలిముద్రలు సేకరించి గుట్టు చప్పుడు కాకుండా పెద్ద మొత్తంలో సిబ్బంది ఉపాధి డబ్బులను కాజేస్తున్నారు. కష్టపడి పని చేసే కూలీలకు వందల రూపాయలు వస్తుంటే బోగస్ పేర్లను నమోదు చేసుకునే ఉపాధి సిబ్బందికి లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నట్లు తెలుస్తూ ఉంది. గత 15 సంవత్సరాలుగా ఉపాధి పనులు చేస్తున్న కూలీలు కూలీలు గానే ఉండటం, పనులు చేయిస్తున్న ఉపాధి సిబ్బంది కోట్లాది రూపాయలకు పడగలెత్తడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చని మండల ప్రజలు అంటున్నారు. ఈ ఆరోపణలకు వూతమిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభను తూతూ మంత్రంగా నిర్వహించటం మండల ప్రజలను మరింత ఆశ్చర్యానికి గురి చేస్తూ ఉంది. సంవత్సరం జరిగిన పనులను కేవలం ఒక గంట సమయం కూడా కాకముందే బహిరంగ సభలో వివరించటం కోట్లాది రూపాయల పనులలో కేవలం ఎనిమిది వేల రూపాయలు మాత్రమే అవినీతి చోటు చేసుకున్నట్లు బహిరంగపరచటం ఎంతో శోచనీయమంటున్నారు. మండల ప్రజలు. సోషల్ ఆడిట్ కి లక్షలాది రూపాయలను ఖర్చుచేసి కేవలం ఎనిమిది వేల రూపాయలను అవినీతిగా చూపటం కొండను తవ్వి ఎలుకను పట్టటం అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదంటున్నారు విశ్లేషకులు. మండలంలో సోషల్ ఆడిట్ సందర్భంగా చోటు చేసుకున్న కార్యచరణపై ఉన్నత స్థాయి అధికారులతో తిరిగి తనిఖీ చేయించాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

## వెదురుకుప్పం ఎస్ఐగా వెంకటేశ్వర్లు



ఎస్సై వెంకటేశ్వర్లు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** వెదురుకుప్పం ఎస్ఐగా యు వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలములోశాంతిభద్రతలను కాపా డుతానని దీనికి అనుగుణంగా ప్రజలు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలన్నారు. రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. వెదురుకుప్పంలో పనిచేస్తున్న ఎస్సై రమేష్ బాబు బదిలీ నిమిత్తం ఐరాల మండలమునకు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లును వెదురుకుప్పంకు బదిలీ చేయడంతో ఎస్సై బాధ్యతలు చేపట్టడంతో స్థానిక పోలీస్ సిబ్బంది ఎస్ఐకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు . మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

# ప్రత్యేక హోదా ఇస్తామని మాట తప్పిన బిజెపి



మాట్లాడుతున్న తాంతియా కుమారి

### హోదా తెస్తామని అధికారం కోసం
### ప్రాంతీయ పార్టీలు పాకులాట
### కాంగ్రెస్తోనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా
### తాంతియా కుమారి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**పదేళ్లు పాటు ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని, ఆనాడు విభజన ఆంధ్ర ప్రదేశ్ కు హామీలు ఇచ్చిన ప్రదేశంలోనే నేడు ప్రత్యేక హోదా డిక్లరేషన్ న్యాయ సాధన సభ నిర్వహించి అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, మాజీ ఆర్టీఏ కమిషనర్ తాంతియా కుమారి స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా తెస్తామని ప్రాంతీయ పార్టీలు అధికార కోసం పాకులాడే తప్ప హోదా కోసం ఎవరు పోరాట లేదన్నారు. ప్రశ్నించే వారిపై ఈడీ కేసులు పెట్టడం బిజెపికి పరిపాటిగా మారిపోయిందిఅని విమర్శించారు. ఇక రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ఒక చేత్తో డబ్బు ఇచ్చి మద్యం రూపంలో మరో చేత్తో దోచుకుంటుందని, ప్రజలకు హాని కలిగించే మద్యాన్ని విక్రయించి, సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలతో వైసీపీ నాశనం చేసిందన్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షురాలుగా మోసిన బేగం నియమితులయ్యారని తెలిపారు.మోసిన బేగం మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపిని గద్దరించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు మహిళా కాంగ్రెస్ తో కలిసి పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో తిరుపతి, నెల్లూరు పార్లమెంట్ల ఇంచార్జీ సునీల, సుభాషిని, భాను, శివకుమారి పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించండి

**ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను భయబ్రాంతులకు గురి చేయకండి... ఏపి ఈసీకి చిత్తూరు కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ వినతి**




మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్ :**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు తెలియచేయడం ఏమనగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చిత్తూరు జిల్లాలోని వైసీపీ నాయకుల వద్ద ఉన్న లైసెన్స్ ఆయుధాలు, అక్రమ ఆయుధాల్ని స్వాధీనం చేసుకోవాలని చిత్తూరు టీడీపీ నాయకులు వినతి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ దిశగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ కోరారు. ఒక వేల అధికారులు తప్పులు చేసి దొరికిపోతే కాపాడే వాళ్ళు ఎవరూ లేరని కావున నిబంధనల మేరకు చట్టాన్ని అనుసరించి ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని పలువురు వైసీపీ నాయకులు వద్ద లైసెన్స్ ఆయుధాలు, మరియు లైసెన్స్ లేని ఆయుధాలు ఉన్నాయి. వీరు ప్రతి ఎన్నికల్లోను ఈ ఆయుధాలను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల నిర్వహిస్తుంటారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ లైసెన్స్ లేని ఆయుధాలు మరియు లైసెన్స్ కలిగిన ఆయుధాల్ని తక్షణం స్థానిక పోలీస్ స్టేషన్లో వద్ద డిపాజిట్ చేయించవలసిన అవసరం ఉంది. ఎన్నికల కమిషన్ విధించినటువంటి డిపాజిషన్ అఫ్ లైసెన్స్ ఆర్మ్స్ సెక్షన్ 3.10 మరియు 3.11 ప్రకారం ఎన్నికలకు ముందు ఆయుధాన్ని స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మీరు ఈ ఆయుధాలను ఉపయోగించి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లని భయభ్రాంతులను గురి చేసేటువంటి అవకాశం ఉంది. ఎన్నికల పైన తీవ్ర ప్రభావం చూపించే టటువంటి అవకాశం ఉంది. కావున దయగల తమరు స్పందించి వైసీపీ నాయకుల వద్ద ఉన్న అక్రమ ఆయుధాల్ని, మరియు లైసెన్స్ కలిగిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకొని ప్రశాంతంగా ఎన్ని కలు జరిగించేందుకు తోడ్పాటు అందించగలరు. తదను గుణంగా సంబంధిత పోలీసు అధికారులకి తగిన ఉత్తర్వులు జారీ చేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ అధికారులు నిష్ప క్షపాతంగా వ్యవహరించాలని ఎన్నికలు సజావుగా నిర్వ హించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారాన్ని, అక్రమ ఆయుధాలను అడ్డం పెట్టుకుని ఎన్నికలలో గెలవాలని వైసిపి నాయకులు పన్నాగం పని ఉన్నారని వీటిని తెలు గుదేశం పార్టీ కార్యకర్తలు తిప్పికొడతారని అన్నారు.తిరుపతిలో సస్పెన్షన్ గురైనటువంటి అధికారులు ఒక ఉదాహరణ అని అన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు మాట్లాడుతూ అధికారులు ఎన్నికల విధుల్ని ప్రజాస్వామ్యతంగా నిర్వహించాలని అన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్ని అనుమతులు తీసుకున్న వారి కి ప్రచారం నిర్వహించుకునే అవకాశం కల్పించడం లేదని అ నేకమైన అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు ప్రభుత్వాలు ఎప్పుడు ఒకే రకంగా ఉండమని ఆవేదన వ్యక్తం అగ్రహం వ్య క్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ సెల్ ప్ర ధాన కార్యదర్శి సురేష్, పూతలపట్టు నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి వినోద్ కుమార,పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు



ఇంటర్ పరీక్షల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. పెనుమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలకు పరీక్షల పర్యవేక్షణ అధికారి శారద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 180 మంది విద్యార్థులకు గాను 164 మంది విద్యార్థులు హాజరయ్యారని, 16 మంది విద్యార్థులు గై హాజరయ్యారని తెలిపారు. శుక్రవారం మొదటి రోజు కావడంతో పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు లేకుండా విద్యార్థులకు అందుబా టులో త్రాగునీరు, వైద్య సదుపాయం కోసం ఏఎన్ఎం, పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమూల్తో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించారు. దీనికి తోడు పెనుమూరు ఎస్సై లోకేష్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ప్రత్యేక భద్రతలతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో పెనుమూరు లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించారు.

# తెదేపా నాయకులపై అక్రమ కేసులు

**తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**




మాట్లాడుతున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పై అక్రమ కేసులు రౌడీషీట్ కేసులు సరైనది కాదని తిరుపతి జిల్లా ఎస్పీని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తెదేపా నాయకులు తిరుపతి జిల్లా ఎస్పీని కలిశారు. ఏర్పేడు సీఐగా పని చేసిన శ్రీహరి జనవరిలో రౌడీషీట్ ఓపెన్ చేసి బయటకు రాకుండా చూసి మరి ఈరోజు కొత్తగా వచ్చిన సిఐ దానిని బయట పెట్టడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి తెదేపా నాయకులపై ఉన్న అక్రమ కేసులను తీసుకుని ఎస్పీని కలిసి విచారణ జరిపి న్యాయం చేయాలనీ వివరించడం జరిగిందది. ఎస్పీ స్పందిస్తూ ఈ అక్రమ కేసులు, రౌడీషీట్ ఓపెన్ చేసే తదితర విషయాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేసి ఏమైనా సంఘటనలో జరిగి ఉంటేనే చర్యలు తీసుకుంటామని, లేనియెడల ఎలాంటి చర్యలు తీసుకోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసుల బాధితులు, పాల్గొన్నారు.

## కార్వేటినగరం ఎస్సైగా వెంకటకృష్ణ



ఎస్సై వెంకటకృష్ణ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం ఎస్సైగా వెంకటకృష్ణ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు, గతంలో పనిచేస్తున్న ఎస్ఐ దస్తగిరి సీఐ పదోన్నతి పై ముద్దనూరు కడప జిల్లా వెళ్లారు. వెంకటకృష్ణ చిత్తూరు విఆర్ నుండి బదలిపై కార్వేటి నగర ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్ష ణకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అబిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీసిటీ ఐఐఐటిలో వార్షిక టెక్నో కల్చరల్ ఫెస్ట్

### అభిసర్గ 2024 ప్రారంభం



కల్చరల్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న దృశ్యం

**శ్రీసిటీ,మేజర్‌న్యూస్..**తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం,శ్రీసిటీ లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి శ్రీసిటీ)లో వార్షిక టెక్నో-కల్చరల్ ఫెస్ట్ 2024 మార్చి1నుండి3వ తేదీ వరకు షెడ్యూల్ చేయబడింది.ఇందులో భాగంగాశుక్రవారం శ్రీసిటీలో కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన ఎస్డిఎస్సి-షార్, ఇస్రో డైరెక్టర్ ఎ రాజరాజన్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సంవత్సరం అభిసర్గ సంచిక యొక్క ఇతివృత్తాన్ని (మిథలాజికల్ మిస్టిక్)ఉటంకిస్తూ,రాజరాజన్ భారతీయ పురాణాల మధ్య సంబంధాన్ని,సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధితో ఉన్న సంబంధాలపై వివరించారు.ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ్ నాగరాజన్ మాట్లాడుతూ జీవితంలో సమతుల్యతను సాధించడం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు.అంబర్ గ్రూప్ జనరల్ మేనేజర్ ప్లాంట్ హెడ్ శ్రీ జగదీప్ పునియా మాట్లాడుతు విద్యార్థులకు సరైన దిశలో లక్ష్యాలను నిర్దేశించడం లక్ష్యాలను సాధించడంలో సమయపాలన యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ప్రొఫెసర్ శ్రీ సిటీ ఐఐఐటీ డైరెక్టర్ సోమయాజులు విద్యార్థుల కృషిని అభినందిస్తూ ఈవెంట్ స్పాన్సర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి అభివృద్ధి మండలి అధ్యక్షుడు రాహుల్ కట్టి, కల్నల్ టి ఉమాశంకర్,ఐఐఐటి శ్రీసిటీ,అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఇతర ప్రముఖులతో పాటు పాల్గొన్నారు.

## రంగస్థలి ఆధ్వర్యంలో ఘంటసాలకు నివాళి


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఘంటసాల మన మధ్య లేకున్నా వారి పాటల్లో వారు నిత్యం బ్రతికే వున్నారు. ఘంటసాల పాటల పైన, మిక్కిలి మక్కువ గల రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ప్రతి నెల ఒకటో తారీఖున ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి నివాళులు అర్పించి వారి పట్ల తమకు గల అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఘంటసాల విగ్రహాన్ని నీటితో శుభ్రపరచి పుష్పాలతో సుందరంగాలంకరించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని ఆర్ అండ్ బి రిటైర్డ్ ఏఈ సుబ్రహ్మణ్యంను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు సురేష్ స్వామి, టీచర్ తిరుమలయ్య, టి. సుబ్రమణ్యం రెడ్డి, ఆంజనేయులు, ఆది స్వామి చంద్ర శేఖర్ రెడ్డి, పద్మనాభం పాల్గొన్నారు.

**వైసీపీ కేంద్ర కార్యాలయంలో దేవాంగ నాయకులు.**

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :**తాడేపల్లి లోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన దేవాంగ ఆత్మీయ సమావేశంలో, పాల్గొని, పలుకీలక విషయాలు తెలియజేశారు.ఎమ్మెల్సీ మరియు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కి, నవరత్నాలు వైస్ చైర్మన్ నారాయణమూర్తికి "రాట్నం జ్ఞాపిక"ను,జాతీయ దేవాంగ చేనేత నాయకులు గుత్తి త్యాగారాజు,ఏపీ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ బొప్పన తిలక్ బాబు,తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ జక్కల మునస్వామి,సచివాలయ కన్వీనర్ పీవీ రమేష్, చేనేత కార్మిక యూనియన్ సీనియర్ నాయకులు మాచర్ల శేఖరయ్య అందజేశారు.


జ్ఞాపికను అందచేస్తున్న దృశ్యం

# శ్రీకాళహస్తి వైఎస్ఆర్‌సీపీలోకి వలసలు


వైయస్సార్ పార్టీలో చేరుతున్న నాయకులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గ రేణిగుంట టౌన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ యువకులు సుమారు 30 మంది రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలలో లేని అభివృద్ధి గత 5 సంవత్సరలాల్లో ఎంతో అభివృద్ధి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి చేశారని, అలాగే జగనన్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు అందుతూ నిరుపేదలు సైతం ఎంతో సంతోషంగా ఉండాలని ఆ మంచికి తోడుగా ఉండడం కోసం మేమందరం సిద్ధంగా ఉన్నామని అన్నారు.అలానే పవన్ కళ్యాణ్ కి నాయకుడి అనే పదం చెప్పడానికి కూడా అనర్హుడని ఇక లీడర్ కి ఉన్న వ్యాల్యూ ఎథిక్స్ లేని పార్టీ, నాయకత్వం ఏదైనా ఉంది అంటే అది జనసేన అని అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే అది బియ్యపు మధుసూదన్ రెడ్డి ద్వారే సాధ్యం అని వారి అడుగుజాడల్లో నడవడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారు అభి, భోంకే, వట్టివేల్, వరుణ్, విక్కీ, పవన్,విజ్జి,హర్ష, విజయ్ కార్తిక్,సునీల్, యువరాజ్, ఉజ్వల్, వినోద్, రవి,సురేష్, వెంకటయ్య, మని, వెంకయ్య, గోవిండ్,సుబ్రమని తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మద్రిమంద మస్తాన్, రమేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాబే రావాలని బలంగా కోరుకుంటున్న మైనార్టీలు


ప్రార్ధనలు చేస్తున్న ముస్లిం సోదరులు

**కుప్పం, మేజర్ న్యూస్:** శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సుభాన్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ముస్లింలు ప్రార్థనలు జరిపారు.ప్రార్థనలో నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ రాష్ట్ర కార్యదర్శి గోపి తదితరులు ముస్లిం నాయకులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు సుభాన్ శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ముస్లింలందరూ టిడిపి వెంటే ఉన్నారని ముస్లింలకు మోసం చేసిన జగన్ రెడ్డిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఏపీలో టీడీపీ ప్రభంజనం సృష్టిస్తుందని అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపికి 150కి పైగా స్థానాలు 25 ఎంపీ స్థానాలు కూడా గెలుస్తారని తెలిపారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో

**చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మైనార్టీలు ప్రార్థనలు...**

**కుప్పం నియోజకవర్గం పరిశీలకులు..గాజుల ఖాదర్ బాషా.**

ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి మళ్లీ బూటకపు మాటలు చెబుతున్నారని ఆయన చెప్పిన ఇస్లామిక్ బ్యాంకు ద్వారా వడ్డీ లేని రుణాలు వాఖఫ్ ఆస్తులు కాపాడుతానని చెప్పిమోసం చేశారని తెలిపారు పండుగలకు రంజాన్ తోఫా కూడా రద్దు చేశారని ముస్లిం పెళ్ళి కుమార్తె వివాహల కొరకు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసి ఏ ఒక్క పెళ్లి కుమార్తె కూడా ఇవ్వలేదని తెలిపారు ఉర్దూ భాషను పూర్తిగా నిర్వీర్యం చేశాడని తెలిపారు ఉర్దూ యూనివర్సిటీ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప జగన్ రెడ్డి యూనివర్సిటీ యొక్క స్థలాలను కూడా వైసిపి గుండాలు కబ్జా చేస్తుంటే నోరు మెదకపోవడం ముస్లింల పట్ల ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉన్నది అన్న విషయం స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు.విదేశీ విద్య విషయంలో కూడా పూర్తిగా మోసం చేశాడని చాలామంది విద్యార్థులు కంటతడి పెడుతున్నారని తెలిపారు వాఖఫ్ ట్రిబునల్ కోర్టు కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని తెలిపారు మాయమాటలు చాలా రోజులు సాగవు అని కొన్ని రోజుల వరకు మాత్రమే అని వచ్చే ఎన్నికలలో ముస్లింల ఓట్లన్నీ కూడా తెలుగుదేశం పార్టీకే అని తెలిపారు వైసీపీ నాయకులు కలలు కనడం మానేయాలన్నారు మైనార్టీ నాయకులు మునాఫ్ చాంద్ షరీఫ్ ఉమర్ ఫిరిజ్ సలీం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గని నబి అల్లా బకాష్ బాదుషా సత్యేంద్ర ఆర్ఆర్ రవి వెంకటేష్ సాంబశివం తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరును మరో పులివెందుల లా తయారు చేస్తారా : పులివర్తి నాని


మాట్లాడుతున్న పులివర్తి నాని

**తిరుచానూరు (మేజర్ న్యూస్)** :తిరుచానూరు వై.సి.పి నాయకులు ప్రభుత్వం మనదే కదా అని అప్రజా స్వామిక చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని చంద్రగిరి టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుచా నూరు గ్రామపంచాయతీలో "మీ ఇంటి వద్దకు మీ పు లివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" అనే కార్యక్రమం గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో టిడిపి వారు కార్యక్రమం నిర్వహించే ప్రతి వార్డులో పులివర్తి నానిని స్వాగతిస్తూ డిజిటల్ బ్యానర్లను ఏర్పాటు చేసుకున్నారు. వీరి కార్యక్రమాలకి ఆటంకం కలిగిస్తు ఉన్న ఫలానా డిజిటల్ బ్యానర్లను తొలగించాలని పంచాయతీ వారు హుకుం జారీ చేశారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు డిజిటల్ బ్యానర్లను తొలగించడానికి ప్రయత్నించగా టి.డి.పి వారికి పంచాయతీ సిబ్బంది కార్మికులకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా ఆగ్రహించిన టిడిపి నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దౌర్జన్యం నశించాలని నినాదాలు చేశారు. ఈ అప్రజాస్వామిక చేష్టలు ఖండిస్తూ పులివర్తి నానీ మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుసన్న లో నడుచు కుంటున్న తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి ద్వారా బ్యానర్లను తొలగించడం అప్రజాస్వామిక చర్య అని ఖండించారు. టిడిపి కార్యకర్తలు కార్యక్రమం జరిగే వార్డులో మాత్రమే బ్యానర్లను ఏర్పాటు చేసుకున్నారు అని అన్నారు.ఆ వార్డులో కార్యక్రమం అయిపోయిన తర్వాత ప్రజలకు ఇబ్బంది కలగకుండా టి.డి.పి కార్యకర్తలు బ్యానర్లను తొలగిస్తున్న కూడా పంచాయతీ వారు హడావిడి చేయడం విడ్డూరంగా ఉందని ఆగ్రహించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి టి.డి.పి బ్యానర్లను తొలగించడం ద్వారా తన ఓటమిని ఒప్పుకున్నట్లే అని ఎద్దేవా చేశారు. వై.సి.పి వారు బ్యానర్లను తొలగించగలరేమో కానీ ప్రజల గుండెల్లో టి.డి.పి పై గల అభిమానాన్ని తొలగించలేరని అని అన్నారు. కర్మ ఫలితాన్ని ఎవరు తప్పించుకోలేరని ఈరోజు మా బ్యానర్లు తొలగించిన నీకు ఒంగోలులో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ రెడ్డి, రమణా రాయల్ తిరుచానూరు మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ,జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్,చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

**మాల మహానాడు రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ కె సుబ్రహ్మణ్యం**


మాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాల సామాజిక వర్గాల పట్ల అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించి నిరసన వ్యక్తం చేద్దామనిమాల మహానాడు రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ కె సుబ్రహ్మణ్యంఅన్నారు. విజయవాడలో ఉండవల్లి రాజగృహ సమావేశమందిరంలో జరిగిన మాల మహానాడు జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నట్లు చెప్పారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ లో దళితులపై జరుగుతున్న దాడులపై తీవ్రంగా స్పందించారు.భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాల సామాజిక వర్గానికి వ్యతిరేకంగాతీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించేందుకు ప్రజాప్రతినిధులను సన్నద్ధంచేద్దామన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు డేవిడ్ రాజు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శన్, జాతీయ కార్యదర్శి తోటమల్లిమల్లేష్, రాష్ట్ర అధ్యక్షుడు జగడం సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడు తల్లమల హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి యన్ఆర్. అశోక్, రాయలసీమకార్యదర్శి యమలా చంద్రయ్య, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కందస్వామి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శివయ్య పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదు - సామాజిక తనిఖీ


జాబితా పరిశీలిస్తున్న ఏడీఏ

**సోమల,మేజర్న్యూస్** :మండలం లోని 13 రైతు భరోసా కేంద్రా లలో రబీ 2023-24లో రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ శుక్రవారం తెలిపారు. సోమల మండలం మొత్తం 1259 రైతులు 2142 ఎకరాలు ఈ పంట నమోదు చేయడం జరిగిం దన్నారు.దీనికి సంబంధించిన జాబితాలను సామాజిక తనిఖీ కోసం సంబంధిత 13 రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 1 వ తేది నుంచి 3 వ తేది వరకు 3 రోజులు పాటు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా స్థానిక సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రతి రైతు భరోసా కేంద్రం లోనూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు..రైతులు అందరూ ఈ లిస్ట్ లలో వారి వారి పేర్లు మరియు వారు వేసిన పంట,విస్తీర్ణం అన్నీ పరిశీలించుకుని ఏదైనా అభ్యంతరాలు ఉన్నచో రైతు భరోసా కేంద్ర సిబ్బందికి 3 వ తేది సాయంత్రం లోపు తెలియజేసిన యెడల వాటిని సరి చేయడం జరుగుతుందని అన్నారు.వాటిని 5 వ తేదిన వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ పరిశీలించి అభ్యంతరాలు సరియైనవి అయితే బయో మెట్రిక్ వేసి వాటిని పరిష్కరించి ఆన్లైన్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం ఇరికపెంట ఆర్బికే కార్యాలయం వద్ద రైతులతో కలిసి సామాజిక తనిఖీ కోరకు ప్రదర్శించిన ఈ పంట నమోదును పుంగనూరు వ్యవసాయ సంచాలకులు శివకుమార్ పరిశీలించారు.

## 2023-24 ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ

**నగర కమీషనర్ అరుణ**

చిత్తూరు సిటీ, మేజర్న్యూస్:2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలం పన్నులపై వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నగర కమీ షనర్ డా.జె. అరుణ ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీ మాఫీ ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొందన్నారు. బకాయిల మొత్తాన్ని మార్చి 31వ తేదీలోగా చెల్లించిన వారికి వడ్డీ మినహాయింపు ఉంటుందన్నారు. ఇప్పటికే వడ్డీతో కలిపి పన్ను చెల్లించిన వారికి సదరు మాఫీ మొత్తాన్ని భవిష్యత్తులో చెల్లించే పన్నుల్లో సర్దుబాటు చేయనున్నట్లు వివరించారు. వడ్డీ మాఫీ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఆస్తి, ఖాళీ స్థలం పన్నులను నగరపాలక కార్యాలయంలోని పురసేవా కౌంటర్ లో గాని, అన్ని వార్డు సచివాలయాలు, వెబ్సైట్ ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.

# జగనన్న పథకాలే రాష్ట్ర ప్రజలకు శ్రీరామర రక్ష

## - డిప్యూటీ సీఎం నారాయణస్వామి



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** జగనన్న పథకాలే రాష్ట్ర ప్రజలకు శ్రీరామర రక్ష. కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అర్హత ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి పథకాల అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య ద్వారా 20 లక్షల నిధులతో పాలసీత లీకరణ కేంద్రా న్ని, వివిపురం గ్రామంలో నూతనంగా నిర్మిం చిన గ్రామ సచివాలయం రైతు భరోసా వైఎస్ ఆర్ విలేజ్ క్లీనిక్‌ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్ఆర్ ప్రభుత్వం అని జగనన్న తన ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నీ నెరవేర్చారన్నారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వి.వి.పురం గ్రామాన్ని సందర్శించినప్పుడు రోడ్డు లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకు వచ్చారని అప్పుడు వారితో మీ గ్రామానికి రోడ్డు వేసిన తర్వాతే మీ గ్రామానికి వస్తానని చెప్పి రోడ్లుతో పాటు అనేక అభివృద్ధి పనులను చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రతి పేదవాడి పిల్లలు చదువుకోవాలని ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి, నాడు నేడు కింద పాఠశాలను అభివృద్ధి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగన్ ని ఏమి చేయలేరని అర్జునుడికి కృష్ణుడు ఏ విధంగా సహాయం చేశాడు అదే విధంగా ఓటర్లు అందరూ కృష్ణుడిగా మారి జగనన్న మరోసారి సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు కార్యకర్తలు ఇన్ని రోజులు నాకు ఏ విధంగా తోడుగా ఉండి నన్ను ఎమ్మెల్యే గాను ఉప ముఖ్యమంత్రిగా ఆదరించారు అదేవిధంగా నా కుమార్తెను కూడా అఖండ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యేగా చేసి జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి ఎంపీపీ సరిత జనార్ధన్ స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ దామోదర నాయుడు డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి సర్పంచ్ హరిత కుప్పయ్య డివి డిల్లయ్య ఎమ్మార్వో ఆల్ ఫ్రెడ్ ఎంపీడీవో మోహన మురళి ఏవో కృష్ణయ్య వైద్య అధికారులు బాలసుబ్రమణ్యంరెడ్డి, గౌరీ వైసిపి నాయకులు డిసెంబర్ శెట్టి మాజీ సర్పంచ్ విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్ష విరమణ.. చర్చలు సఫలం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వేతనాలు పెంచాలని హెూదాలను మార్పు చేయాలని స్విమ్స్ ఆసుపత్రిలోని కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం ఉదయం నుంచి స్విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీర్ఘకాలికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో స్విమ్స్ యాజమాన్యం సానుకూలంగా వ్యవహరించడం లేదని ఆరోపిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షను స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ వేతనాల పెంపు, హెూదాల మార్పు విషయంలో స్విమ్స్ యాజమాన్యం, టిటిడి తీవ్రంగా వైఫల్యం చెందా యని ఆరోపించారు. స్వయంగా డైరెక్టర్ సమక్షంలో జరిగిన నిర్ణయా లు అమలు కాకపోతే ఎలా? అని ఆయన నిలదీశారు. చాలీచాలని వేతనాలతో అత్యంత పేదరికం అనుభవిస్తున్న కార్మికుల పట్ల స్విమ్స్ అధికారులు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. డిసెంబర్ 31వ తేదీన జరిగిన ధర్నా సందర్భంగా చేసిన నిర్ణయాలను రాత పూర్వకంగా డైరెక్టర్ కార్యాలయం అందించిందని, ఇప్పటి వరకూ అమలు చేయలేదంటే కార్మికులపట్ల యాజమాన్యానికున్న తేలిక భావాన్ని అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఆసుపత్రి అయిన కారణంగా డ్యూటీలో లేనివారితో నిరాహార దీక్షలు చేపట్టామని తాము బాధ్యతగా వ్యవహరిస్తున్నామని కందారపు మురళి తెలిపారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ నేత పూతలపట్టు అంజయ్య కార్మికులకు మద్దతు ప్రకటించారు. సిఐటియు తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కే. వేణుగోపాల్, జిల్లా నేతలు ఆర్ లక్ష్మి బుజ్జి, వాసు స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నేతలు రవి, సూరి, మారి ముత్తు తదితరులు ప్రసంగించారు. నిరాహార దీక్షలు చేపడుతున్న కార్మిక నాయకులను, సిఐటియు నేతలను స్విమ్స్ ఆసుపత్రి యాజమాన్యం చర్చలకు ఆహ్వానించింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి యూనియన్ నేతలు రవి, సూరి, మారి ముత్తు, సుబ్రహ్మణ్యం లతో డైరెక్టర్ ఆర్.వి. రవికుమార్, ఎంఎస్ డాక్టర్ రామ్, జిఎం జి. బాబు తదితరులు చర్చలు జరిపారు.

# ప్రతి ఇంట జగనన్న సంక్షేమ వెలుగులు..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో లబ్ది..చెవిరెడ్డి చేసిన మేలు ఎప్పటికి మరచిపోలేం.... జగనన్నే ఎప్పటికీ మా సీఎం చెవిరెడ్డి మోహిత్ రెడ్డే మా ఎమ్మెల్యే అంటూ శానంబట్ల గ్రామస్థులు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి హామీ ఇచ్చారు. చంద్రగిరి మండలం శానంబట్ల పంచాయితీ గ్రామాలు కొత్తశానంబట్ల, దళితవాడ, పాత శానంబట్ల, అరుందతీవాడ, శివగిరి, కట్టమీద ఇండ్లు గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులిచ్చారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. గ్రామస్తుల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలుగా ఉంటామని యువ నాయకులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామస్తులకు, మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఆపదొచ్చిన ఆనందం వచ్చిన.. పండగొచ్చిన... కష్టమొచ్చిన... ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్నామని తమ కుటుంబాన్ని ఆదరించాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నామని తెలిపారు. చంద్రగిరి మండలం శానంబట్ల పంచాయితీలోని గ్రామాలలో తొమ్మిది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని యువనాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడించారు. సచివాలయ భవనం, రైతు భరోసాభవనం, విలేజ్ హెల్త్ క్లినిక్, సీసీ రోడ్డు, మరుగుకాల్వలు, గ్రావెల్ రోడ్లు నిర్మాణాలు చేశామన్నారు. గ్రామంలో ప్రస్తుతం పశువుల ఆసుపత్రి, సిసి రోడ్లు, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అభివృద్ధి కళ్ళకు కనబడు తుండ డాం చూసి, ఎమ్మెల్యేగా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యేగా అన్నయ్యని గెలిపిస్తే మరింత గ్రామం అభివృద్ధి జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అరగొండ వనజ చంద్రశేఖర్, సర్పంచ్ యశోద శంకర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పసల నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు భారతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేయాలి

## - టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి

## - ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భగవంతుని సేవలో ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి కోరారు. ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఈవో ఏవి. ధర్మారెడ్డి ఉద్యోగులతో క్రీడాప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఛైర్మన్, ఈవో కలిసి క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. బెలూన్లు, శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛైర్మన్ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు, క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ప్రతి సంవత్సరం క్రీడాపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు పునరుత్తేజం కలుగుతుందని చెప్పారు. ఉద్యోగులకు క్రీడల పట్ల ఉన్న శ్రద్ధను గమనించి ఇండోర్ స్టేడియం నిర్మాణానికి తమ బోర్డు రూ.10 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఉద్యోగులు మంచి ప్రతిభ కనబరిచి క్రీడల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని కోరారు. టిటిడి సంక్షేమ విభాగం డెప్యూటీ ఈఓ స్నేహలత మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, వారి మానసిక వికాసం కోసం 1977వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి స్థానం గెలుచుకున్న వారికి రూ.2 వేలు, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.1800 మూడో స్థానంలో నిలిచినవారికి రూ.1600 విలువగల బ్యాంకు గిఫ్ట్‌కార్డులు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ఈవో వాలీ బాల్ ఆడి క్రీడలను ప్రారంభించారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తారు. ఇందులో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీ బాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు ఉన్నాయి. పరేడ్ మైదానంతో పాటు రిక్రియేషన్ హాల్, ఎస్వీ హైస్కూల్ మైదానం, ఎస్వీ జూనియర్ కళాశాల మైదానం, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల మైదానం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ముఖ్య గణాంకాధికారి శేషశైలేంద్ర, సీపీఆర్వో డా.టి.రవి, విజిఓ బాలిరెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ జయంతి

## - వెంకటరమణకి నివాళులు పలువురు టిడిపి శ్రేణులు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు వెంకటరమణ 77వ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వెంకటరమణ జయంతిని పురస్కరించుకొని కపిల్ తీర్థంలోని ఆయన ఘాట్ వద్ద వెంకటరమణ చిత్రపటానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బట్టే వెంకట కీర్తి పుష్పాంజలి గట్టించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ దివంగత నేత వెంకటరమణ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసేవారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం నా వంతు బాధ్యతగా బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తున్నన్నారు. అనంతరం పలువురు టీడీపీ నేతలు, అభిమానులు, బంధువులు స్నేహితులు, కార్యకర్తలు, పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణ చేసిన సేవలను టిడిపి శ్రేణులు గుర్తు చేసుకున్నారు. తిరుపతి అభివృద్ధికి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. అనంతరం రుయా ఆసుపత్రి వద్ద సుమారు 2 వేల మంది నిరుపేదలకు నిరాశ్రయాలకు, టిడిపి శ్రేణులు తో కలిసి సుగుణమ్మ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిట్టి బాబు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, నేతలు వూకా విజయకుమార్, బుల్లెట్ రమణ, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, దంపురి భాస్కర్ యాదవ్, జే బి శ్రీనివాస్, పులిగోరు మురళి కృష్ణారెడ్డి, సురా సుధాకర్ రెడ్డి, కోడూరు బాలసుబ్రమణ్యం, నైనర్ మహేష్ యాదవ్, ఆనంద్ యాదవ్, బిజికే యాదవ్, బ్యాంకు శాంతమ్మ, పుష్పవతి యాదవ్, తెలుగు యువత నాయకులు కంకణ రజనీకాంత్ నాయుడు, రుద్రకొట్టి సదాశివం, మాన్నూరు జయకుమార్, ఆర్పి శ్రీనివాసులు, కొట్టే హేమంత్ రాయల్, నాయకులు మేడి గుర్తి విశ్వనాథం, మహబూబ్ బాషా, జగన్నాథం, ఆముదాల తులసి దాస్, మునిరామయ్య, రామ్మూర్తి రాయల్, కరాటే చంద్ర, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వెంకటరమణ ఘాట్ వద్ద చేరుకొని నివాళులర్పించారు.

# బోయకొండ గంగమ్మకు వైభవంగా లక్ష కుంకుమార్చన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లిలో వేంచేసి యున్న బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి ఆద్వర్యములో ఆఖరి రోజు అత్యంత వైభవంగా లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. సదరు లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో ఉభయదారులుగా 167 మంది దంపతులు పాల్గొని వారి అభీష్టసిద్ధికి పూజ చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. పుంగనూరు మండల పరిషత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి దంపతులు పూజల యందు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనాకికు విచ్చేసిన ఉభయదారులకు, భక్తాదులకు ఉచిత అన్నదానం చేశారు. వీరికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు రజని, రామదాస్, భారతి,రాజేశ్, బుడ్డమ్మ, యస్.పవన్ కుమార్, యన్ భాస్కర్ రెడ్డి, సి.లక్ష్మిదేవమ్మ,కె.హైమావతి, డి.రెడ్డెప్ప, దేవస్థాన కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎస్సైగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రామ్మోహన్ కాణిపాకం ఎస్‌ఐగా బదిలీ అయ్యారు. కాణిపాకంలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుని గుడిపాల సబ్ ఇన్స్పెక్టర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను ఎవరైనా పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. తమపై నిర్వహించిన బాధ్యతను సక్రమంగా చేకూరుస్తానని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు చీఫ్ సూపరిడెంట్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి సంవత్సరం పరీక్షలకు 442 మంది హాజరు కావాల్సిందిగా దాంట్లో 400 మంది హాజరైనట్లు ఆమె తెలిపారు. 42 మంది గైర్ హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు తెలిపారు. డిపార్ట్మెంట్ అధికారిగా విజయ్ సింహ వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాల పరిరక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## జనసేనలోకి పలువురి చేరిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో శుక్రవారం పలువురు కార్యకర్తలు జనసేనలో చేరారు. వీరు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరామన్నారు. శుక్రవారం కుప్పం జనసేన పార్టీ కార్యాలయంలో కుప్పం మున్సిపాలిటీకి చెందిన ప్రేమ్, తబరేష్, సంజయ్, నాగరాజు, శరవణ, అరుణ్ పార్టీలో చేరారని కుప్పం జనసేన పార్టీ సమన్వయకర్త నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారిని పార్టీ కండువా కప్పి నరేష్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడుపల్లి మండల అధ్యక్షుడు అమీర్ వీర మహిళల నవనీత మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజా పోరుయాత్ర



**కుప్పం, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ప్రజాపోరు యాత్రను బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్య దర్శి తులసి నాథ్, నియోజకవర్గ కన్వీ నర్ శివశంకర్ ప్రారంభించారు. అధి కార పార్టీ మోసాలను ప్రజలకు తెలియ జేయడంతో పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడు తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. మార్చి ఒకటి నుండి ఆరవ తేదీ వరకు నియోజకవర్గంలో ప్రజా పోరు యాత్ర నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

## ఉచిత శిక్షణ, ఉద్యోగ, ఉపాధి అవగాహన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో నేడు డిఆర్‌డిఏ పథక సంచాలకులు తులసీ ఆదేశానుసారం, ఏపీఎం నర్వోత్తమరెడ్డి పరివేక్షణలో ఉచిత శిక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని 18 సంవత్సరాలు నిండిన 28 సంవత్సరాలు మధ్యగల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత, ఉపాధి, ఉద్యోగ శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సదావకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని,పాల్గొనదలచిన వారు విద్యార్హత సర్టిఫికెట్లతో వెలుగు కార్యాలయంలో సంప్రదించాలని,పూర్తి వివరాలకు జె.రెడ్డెమ్మ జాబ్స్ కో-ఆర్డినేటర్ 9676180056ను సంప్రదించాలని ఆయన అన్నారు.

## చౌడేపల్లి నూతన ఎస్సైగా ప్రతాప్ రెడ్డి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో నూతన యస్సైగా ప్రతాప్ రెడ్డి భాధ్యతలు చేపట్టారు.ఇతను గతంలో పలమనేరు సబ్ డివిజన్ పరిధిలో గంగవరం సర్కిల్ గంగవరం పోలీస్టేషన్ లో యస్సైగా విధులు నిర్వర్తిస్తూ,బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్డర్‌కు విఘాతం కల్పించే వారిపై ఉక్కుపాదం మోపుతామని,అసాంఘిక కార్యక్రమాల పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని,ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా చూస్తామని,మీ పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాల వివరాలు మా దృష్టికి తేవాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెల్పారు.

### గిరిజన మహిళపై దాడికి పాల్పడిన

# షేక్ షాజహాన్‌ను అరెస్టు చేయాలి

### - మహిళకు అండగా నిలవని సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కొన్ని నెలలుగా పశ్చిమ బెంగాల్లోని సందేశ్‌ఖలీ గ్రామంలో గిరిజనులపై అకృత్యాలు జరుగుతుంటే సీఎం మమతా బెనర్జీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని, ఇందుకు కారణమైన తృణమూల్ నాయకుడు షేక్ షాజహాన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్.మునిసుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కారకుడైన అరెస్టు చేయాలని శుక్రవారం బిజెపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సందేశ్‌ఖలి గ్రామంపై తృణమూల్ నాయకుడు షేక్ షాజహాన్, అతని అనుచరులు కొన్ని నెలలుగా దాడులు చేస్తూ మహిళలపై ఇష్టానుసారంగా లైంగిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. కొందరి స్త్రీలను వివస్త్రలను చేసి గ్రామంలో ఊరేగించి, వారి పొలాలను ఆక్రమించు కున్నాన్నారు. నిందితుడు షాజహాన్ పై ఇప్పటికే 1,250 ఫిర్యాదులు ఉన్నాయని, అందులో 400 లకు పైగా భూఆక్రమణలకు సంబంధించినవేనని తెలిపారు. షాజహాన్, అతని అనుచరులు తమపై లైంగిక దాడులకు పాల్పడినట్లు 50 మంది మహిళలు జాతీయ గిరిజన కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, తమ భూములను లాక్కున్నా డంటూ కేసు పెట్టారన్నారు. టీఎంసీకి వ్యతిరేకంగా ఓటు వేసినందుకు పేద గిరిజన కుటుంబాల నుంచి 'ఉపాధి' వేతనాలను బలవంతంగా లాక్కున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయని తెలియజేశారు. షాజహాన్, అతని సహచరులు స్థానిక మహిళలను అర్ధరాత్రి సమావేశాలకు రావాలని బలవంతపెడుతున్నారని, తమ డిమాండ్లను పాటించని వారి కుటుంబ సభ్యులను చిత్రహింసలకు, ల్కైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీసులను ఆశ్రయిస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా షాజహాన్‌తో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించుకోండని ఉచిత సలహాలిస్తున్నారని మండపడ్డారు. ఈ కేసుల్లో నిందితులందరికీ పోలీసుల సంపూర్ణ మద్దతు ఉందనే ఆరోపణలు ఉన్నాయన్నారు. అడవి బిడ్డలు, అమాయకులైన గిరిజనుల మీద మమతా ప్రభుత్వం చేస్తున్న ఈ హింసాత్మక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నెలల తరబడి దాడులు జరుగుతున్న మమతా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని, నిందితులను కఠినంగా శిక్షించడానికి బదులుగా వారికి అండగా నిలవడం దారుణం అన్నారు. మహిళ ముఖ్య మంత్రిగా మమతా బెనర్జీ తన పాలనలో జరుగుతున్న ఈ అకృత్యాలకు బాధ్యత వహిస్తూ గిరిజనులకు క్షమాపణలు చెప్పి తక్షణం తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, వర ప్రసాద్, గూండాల నాయక్, ఖీడి బాలాజీ, డాక్టర్ శ్రీహరి రావు, డాక్టర్ నరేష బాబు, మల్ల కుప్పం శేఖర్, వేదవతి రాయల్, స్రవంతి, జీవన్ రాయల్, నరేంద్ర రెడ్డి, పార్ధ సారథి, నవీన్ రాయల్, ప్రేమ్ కూమార్, శరత్ కూమార్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని టియన్‌ఎస్ఎఫ్ చిత్తూరు నియోజకవర్గం అధ్యక్షుడు ప్రభుతేజ విద్యార్థులకు తెలియజేశారు. శుక్రవారం నగరం లోని స్థానిక ఎస్‌వి ఆర్ట్స్, విసిఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్ధులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుతేజ అధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుతేజ విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సం, నుంచి 22 సంవత్సరాల విద్యార్ధులు తాము వేయ బోయే మొట్ట మొదటి ఓటు ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు పునాది కావాలని, ప్రతి ఒక్కరూ కులా నికి, మతానికి, వర్గానికి వ్యతిరేకంగా తమ ఓటును నమోదు చేయాలని, ఓటుకి నోటు తీసుకో కుండా సమాజం మార్పు కోసం విద్యార్థులు అడుగు వేయాలని, చదువుకున్న ప్రతి ఒక్కరు అవ గాహనతో రౌడీ షీటర్ని కేసులు ఉండే వాళ్ళని ఎన్నిక చేసి శాసనసభకు పంపి ప్రజలకు మంచి చేసే వ్యక్తిని చదువుకున్న వ్యక్తిని తమ ఎన్నుకొని శాసనసభకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గిరి, గౌస్, యశ్వంత్, మహిళా నాయకురాలు ప్రియాంక, గౌరీ పాల్గొన్నారు.



విద్యార్ధులకు ఓటుహక్కుపై అవగాహ కల్పిస్తున్న టియన్ఎస్ఎఫ్ చిత్తూరు నియోజకవర్గం అధ్యక్షుడు ప్రభుతేజ

## శ్రీ చైతన్య స్కూలులో ఫ్యామిలీ ఫేస్ట్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని శ్రీ చైతన్య స్కూల్లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగం గా ఫ్యామిలీ ఫేస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జమీల్ భాష ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు గౌరవించడం మన సంస్కృతి సంప్రదాయమని మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అన్న విధంగా తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు మొదటి స్థానం ఇచ్చి గౌరవించాలన్నారు. అహర్నిశలు పిల్లల భవిష్యత్తు కోసం కలలుకని వారికోసం అలుపెరగని పోరాటం చేసే గొప్ప యోధులు తల్లిదండ్రులు అని వారికి పాదపూజ చేయడం గొప్ప విశేషమని ఆయన తెలిపారు. తల్లిదండ్రులకు విద్యార్థులు ప్రతిరోజు పాదపూజ చేసుకుంటే బాగా చదువుకుంటారని చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు పాఠశాల ఏజీఎం సురేష్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నాను పిల్లలు ఉన్నత కోసం నిరంతరం ఆలోచించే తల్లిదండ్రులు తమ పిల్లలు చూపించే ప్రేమకు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో డీన్ విజయ్ కుమార్, ఏవో కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా దీవెన ఆర్థిక సాయం

మొదటిపేజీ తరువాయి...

చెందిన మొత్తాన్ని తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయగా స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని వీక్షించే ఏర్పాట్లు చేయగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ, సంబంధిత అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని గౌ. సి.ఎం సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ముఖ్యమంత్రి సందేశం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి గాను మొదటి త్రైమాసికం (అక్టోబర్, డిసెంబర్ 2023) జగనన్న విద్యా దీవెన ఆర్థిక సాయాన్ని జిల్లాలో 39368 మంది విద్యార్థులకు చెందిన 35502 మంది తల్లులకు చెందిన ఉమ్మడి ఖాతాలకు సుమారు రూ. 29.50 కోట్లు నేడు ముఖ్యమంత్రి కృష్ణా జిల్లా పామర్రు నుండి కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేయడం జరిగిందని తెలిపారు. జగనన్న విద్యా దీవెన మొత్తం తల్లుల, విద్యార్థుల ఉమ్మడి ఖాతాల్లో జమ అయిన పది రోజుల్లోపు సంబంధిత కళాశాలలకు చెల్లించి తల్లుల సహకరించాలనీ, లేనిచో తదుపరి వారి జగనన్న విద్యా దీవెన మొత్తాన్ని నేరుగా కళాశాలలకు చెల్లింపు చేస్తారని గుర్తు చేశారు. అందరు తల్లితండ్రులు తమ పిల్లలను చదివించాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారై రాష్ట్రానికి దేశానికి సేవ చేయాలని కోరారు. అనంతరం విద్యా దీవెన కింద రూ. 29.50 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మెగా చెక్‌ను విద్యార్థులకు అందచేశారు.

## 3న తిరుమలలో పల్స్ పోలియో

తిరుమల, మేజర్‌న్యూస్: ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం మార్చి 3న ఉదయం 6 గంటలకు తిరుమల ఆలయం ముందు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అశ్విని ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, జియన్ సి టోల్ గేట్, సిఆర్ ఓ, పిఏసి 1 , 2, కొత్త బస్టాండ్, హెల్త్ ఆఫీస్, విక్యూసి 1, 2, ఏటిసి, ఎంబిసి-34, వరాహస్వామి విశ్రాంతి గృహం 1, రాంభగీచా రెస్ట్ హౌస్ 1, కేకేసి, మేదరమిట్ట, పాపవినాశనం, సుపాదం, బాలాజీ నగర్ వినాయక ఆలయం, బాలాజీ నగర్ బాల బడి, ఎస్వి హై స్కూల్, తిరుమల ఆలయం లోపల, వెలుపల, ఉద్యోగుల డిస్పెన్సరీలతో సహా మొత్తం 25 కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10.30 గంటలకు ఎస్వీ హైస్కూల్ నుంచి బాలాజీ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి యాత్రికులు, స్థానికుల కొరకు జీపులో ప్రకటనలు చేస్తూ అవగాహన కలిగించనున్నారు.

## శంఖారావం సభను విజయవంతం చేయండి

### - టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** శంఖారావం సభను విజయవంతం చేయాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం క్షిర సముద్రం వద్ద నారా లోకేష్ శంఖారావం సభ స్థలాన్ని డాక్టర్ థామస్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ మార్చి 10వ తేదీన ఎన్నికల శంఖారావం సభకు టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ వస్తున్నారు. కావున గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని శంఖారావం సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే సభ ఏర్పాటు స్థలాలను చుట్టూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జయ శంకర్ నాయుడు, సుబ్బారెడ్డి నాయుడు, రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, నిరంజన్ రెడ్డి, యామాద్రి యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల సమీక్షించిన జెడ్పీ చైర్మన్

**గంగవరం, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయం నందు ప్రభుత్వం నుండి అమలవుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించి, పలు అంశాలపై అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ నిధుల నుండి మేలుమాయి పంచాయతీ మర్రిమాకుల పల్లి గ్రామం నందు బోర్ వెల్‌కు రూ.2.50 లక్షల మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ప్రజా ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రప్ప, చలపతిరెడ్డి, శ్రీరాములు రెడ్డి, గిరిరాజా రెడ్డి, నాగేంద్రరెడ్డి, వినోద్ రెడ్డి, అధికారులు ఈఓఆర్డీ తిరుమల గోపాల ప్రసాద్, ఎంఇఒ-2 శ్రీనివాసులు, ఏపీఓ మురుగేష్, వెలుగు సిసి బాలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల భూవివాదాల పరిష్కార దిశగా ఏపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా కమిషనర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూవివాదాల పరిష్కార దిశగా. ఎపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023ను తీసుకురావడం జరింగింది అని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఈ చట్టం ద్వారా భూ యాజమాన్య వివాదాలు పరిష్కరించి భూ హక్కులపై రైతులకు పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలు, మోసాలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో వివాదాలకు అవకాశం లేకుండా చేయడమే లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించే దిశగా మొట్టమొదటి కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. బ్రిటిష్ వారి కాలంలో భూ రికార్డులో సక్రమంగా నిర్వహించకపోవడం ఆ రికార్డులను ఆధునికరించడంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి అని తెలిపారు. ఈ కారణం చేత భూ యాజమానులు భూమి మీద సంపూర్ణ హక్కులు భూ కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టం వివిధ వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. స్వాతంత్రం అనంతరం భూ సంస్కరణలో భాగంగా ఎస్టేట్, ఇనాం వ్యవస్థ ద్వారా రైతులకు భూపత్రాలు ఇవ్వడం జరిగిందని, తదనంతరం 1989 సంవత్సరంలో ద్వారా పాస్‌బుక్ , టైటిల్ డీడ్ ఇచ్చి రైతులకు హక్కు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము రీ సర్వేలో భాగంగా ఎయిర్ క్రాఫ్ట్, రోవర్ వంటి ఆధునిక టెక్నాలజీ ద్వారా ప్రతి భూ సరిహద్దును జియో రిఫరెన్స్ చేసి రైతులకు భూ హక్కు పత్రంలను జారీ చేసే విధానాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. కావున ఈ చట్టం ద్వారా భూమిపై కచ్చితమైన టైటిలింగ్ వలన భూ యాజమాన్యానికి భద్రత పెరుగుతుందన్నారు. మొత్తం టైటిల్ రికార్డు లుసురక్షితమైన ఆన్లైన్ సిస్టం లో నిల్వ చేయబడి మొబైల్ ఫోన్ల్లు లో రైతుల భూ సరిహద్దును చూసుకునే వెసులు బాటు ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ.. పాత భూ రికార్డులకు స్వస్తి పలికి రైతుకు శ్వాశత హక్కులు కల్పించే దిశగా .. ఎ పి ల్యాండ్ టైట్లింగ్ చట్టం -2023 ను అమల్లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతులకు భూ వివాదాలను పూర్తిగా పరిష్క రించడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం లో ఈరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆధునిక టెక్నాలజీతో రికార్డులు తారుమారు కాకుండా చూడవచ్చు అని తెలిపారు.

## 16వ తేదీ జాతీయ లోక్ అదాలత్

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ. కరుణకుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర హైకోర్టు సూచనలు మేరకు ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ని న్యాయ సేవా భవనం నందు ఈ నెల 16 న జిల్లా లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ పై మీడియా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలు, రాష్ట్ర హైకోర్టు సూచనలు మేరకు జిల్లాలో ఈ నెల 16 న జిల్లా కేంద్రం తో పాటుగా 13 మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారన్నారు. జాతీయ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం మామూలుగా కోర్టులలో తీర్పు చెప్పినప్పుడు ఒకరు విజయం సాధిస్తే మరొక్కరు అపజయ అవుతారని, దీనికి విభిన్నమైన రీతిలో లోక్ అదాలత్ లో కక్ష దారులు మధ్య వర్తిత్వం ద్వారా మాట్లాడుకోవడం తో వివాదన్ని సున్నితంగా పరిష్కారం చేసుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పిస్తున్న సమ న్యాయం, సామాజిక న్యాయం, సత్వర న్యాయం కోసం గౌరవ గౌరవ సుప్రీంకోర్టు వారు అనేక సందర్భాలలో కక్ష దారులకు సత్వర న్యాయం అందించుటకు లోక్ అదాలత్ ను నిర్వహిస్తారన్నారు. జిల్లాలో వివిధ కోర్టుల్లో సుమారు 60,790 వివిధ రకాల కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కోర్టులో వేయని వివాదా కేసులు ఉంటే అవి కూడా ముందస్తు పిటిషన్స్ ఫిర్యాదుగా స్వీకరించి సమన్యాయం అందించుటకు ఈ లోక్ అదాలత్ మంచి పాత్రను పోషిస్తుందన్నారు. గత డిసెంబర్ మాసంలో జిల్లాలో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ. కరుణ కుమార్

నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సుమారు 20 వేల పై చిలుకు వివిధ రకాల కేసులను పరిష్కారం ద్వారా సుమారు రూ.29 కోట్లు రికవరీ చేసి కక్షదారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భీమారావ్ ఆధ్వర్యంలో ఈ నెల 16 న ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 10,055 కేసులను రాజీ చేయుటకు గుర్తించడం జరిగిందని, దీని కోసం 68 సమావేశాలు నిర్వహించి 11 రకాలుగా పబ్లిసిటీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. లోక్ అదాలత్‌లో భూ సమస్యలు, సివిల్, క్రిమినల్, ఎక్సైజ్, బ్యాంక్స్, ప్రవేటు చిట్ ఫండ్ కంపినిలు, బీమా సంస్థల, చెక్‌బౌన్స్, బిఎస్‌యన్‌యల్, భార్యాభర్తలకు సంబంధించి కేసులు పరిష్కరం చేసుకోవచ్చునని తెలిపారు. ఈ నెల 16 న జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, రెవిన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు ,చిట్ ఫండ్ కంపిణి లు, భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలని తెలిపారు.

## గ్రామాల్లో పర్యటించిన పూతలపట్టు వైకాపా నియోజకవర్గ అభ్యర్థి

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని కాటప్పగారి పల్లె పంచాయతీ ఎగువ దిగువ ఎద్దుల వారి పల్లె గ్రామాల్లో పర్యటించారు. రానున్న ఎన్నికల ప్రచారాన్ని రెండవ రోజు పర్యటన మండల నాయకులతో ఈ మూడు గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. పంచాయతీలోని దిగువ ఎద్దుల వారి పల్లె నందు మల్లికా అనే మహిళ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తమ కుటుంబానికి 10 లక్షల వరకు సహాయం పొందామని, తమ పిల్లలు కూడా మంచి చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు చేస్తూ బయట స్థిరపడ్డారని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో ఒకప్పుడు నీటి కొరత ఉండేదని, ప్రస్తుతం ఆరు నెలలకు మునిపే ప్రస్తుత సర్పంచి పాల్యం అనసూయమ్మ, సచివాలయం కన్వీనర్ పాల్యం కరుణాకర్ మా గ్రామానికి బోరు వేయడంతో ప్రస్తుతం నీటి కొరత లేదని ఎటువంటి



సమస్యలు లేకుండా మేము ఎంతో ఆనందంగా ఉన్నామని పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ తో తెలిపారు. ఇంకొంతమంది తమ కుటుంబాల్లో రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు జగన్మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా తమకు సహాయం అందించారని, గతంలో ఇటువంటి ముఖ్యమంత్రిని ఎప్పుడు మేము చూడలేదని మిమ్మల్ని కూడా పూతలపట్టు నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించుకుంటామని, రెండవసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని మాకు ఎంతో కోరికగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగల్ విండో అధ్యక్షులుదత్తాత్రేయ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రఘుపతి రాజు, స్థానిక ఎంపీటీసీ బోడబండ్ల హరి, మాజీ ఎంపిటిసి సాంబయ్య, స్థానిక సర్పంచి పాలెం అనసూయమ్మ, సచివాలయ కన్వీనర్ పాల్యం కరుణాకర్, వైసిపి నాయకులు చాముండి, విజయ్, రామచంద్ర, దేవయ్య, శ్రావణ్ కుమార్, సురేంద్ర, సుధాకర్, రెడ్డప్ప రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, చిన్నబ్బ రెడ్డి, నరేష్ రెడ్డి, తదితర కాటప్ప గారి పల్లె పంచాయతీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాడి చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తమ ఇద్దరు కుమారులపై దాడి చేసిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఐరాల మండలం, కుళ్ళంపల్లి దళితవాడకు చెందిన బాధిత కుటుంబ సభ్యులు స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దళితవాడకు చెందిన బాధితులు టి బాలకృష్ణ, టి సరస్వతి మాట్లాడుతూ పాత కక్షల కారణంగా దిగువ కామినాయనపల్లెకు చెందిన సోమనాథరెడ్డి ప్రోత్బలంతో తమ దళితవాడికే చెందిన హేమలత, హరిత, రాజేంద్రయ్య, హరి, కేశవులు, సురేష్, సందీప్, అశోక్, సాయి, బాబు తదితరులు గత ఫిబ్రవరి నెల 24వ తేదీన రాత్రి 10 గంటలకు గ్రామానికి సమీపంలోని సంతగేటులో పని ముగించుకొని తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న తమ ఇద్దరు కుమారులు టి సందీప్ కుమార్, టి అజిత్‌లపై మారణాయుధాలతో దాడి చేశారని ఆరోపించారు. కుళ్ళంపల్లి గ్రామంలోని విరూపాక్షమ్మ గుడి వద్ద తన కుమారులపై కత్తులతో పాటు, ఆలయంలోని అమ్మవారి ఆలయంలోని శులంతో తమ ఇద్దరూ బిడ్డలపై కాపు కాసి మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంగా అదే రోజు కాణిపాకం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశామన్నారు. ఈ క్రమంలో పోలీసులు దోషులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. అనంతరం తమ ఇద్దరు పిల్లలను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించామన్నారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన పోలీసులు



దోషులలో సురేష్, అశోక్ అనే ఇద్దరిని మాత్రం అరెస్ట్ చేసి, స్టేషన్లో కొంతసేపు ఉంచుకొని వదిలిపెట్టేసారని తెలిపారు. మిగిలిన వారిని ఇప్పటి వరకు కనీసం అరెస్టు కూడా చేయలేదని, ఈ విషయంగా పోలీసు అధికారులు తమకు సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దిగువ కామినాయనపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రైతు సోమనాథరెడ్డి పలుకుబడి కారణంగానే దోషులను పోలీసులు అరెస్టు చేయడం లేదన్నారు. సోమనాథరెడ్డి ఉసిగొల్పుతున్న కారణంగానే దోషులు ఇప్పటి వరకు మూడు పర్యాయాలు తమపై హత్యాయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాణిపాకం పోలీసులు దోషులను అరెస్ట్ చేయాలని, లేని పక్షంలో తమ కుటుంబం మొత్తం పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతవుతామని వారు హెచ్చరించారు. కాగా ఈ సమావేశంలో దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిట ధనంజయరావు, బాధిత కుటుంబ సభ్యులు, కుళ్ళంపల్లి దళితవాడ ప్రజలు పాల్గొన్నారు.

# రెండు పార్లమెంట్, రెండు అసెంబ్లీ స్థానాలకు బీజేపీ పోటీ!

**- అంగీకార దిశగా టీడీపీ, జనసేన...**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పొత్తులో భాగంగా భారతీయ జనతా పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు పార్లమెంటు, మరో రెండు లేక మూడు అసెంబ్లీ స్థానాలను అడుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు సీట్ల కేటాయింపు విషయంలో మల్లగుల్లాలు పడుతున్నారు. జిల్లాలో బిజెపికి రెండు పార్లమెంటు స్థానాలు ఇస్తే, టిడిపికి ఒకటి మాత్రమే మిగులుతుంది. అలాగే జనసేన కూడా రెండు, మూడు అసెంబ్లీ స్థానాలను అడుగుతోంది. దీంతో తెలుగుదేశం పార్టీ జిల్లాలో రెండు పార్లమెంటు మూడు ఐదు అసెంబ్లీ స్థానాలను మిత్రపక్షాలకు ఇవ్వడం కారణంగా బారీగా నష్టపోయే అవకాశం ఉంది. దీంతో తెలుగుదేశం పార్టీ కేడర్లో కూడా తిరుగుబాటు వచ్చే ప్రమాదం ఉంది. కావున సీట్ల కేటాయింపు విషయంలో తెలుగుదేశం పార్టీ ఆచితూసి అడుగులు వేస్తోంది. జనసేన పార్టీకి రాష్ట్రంలో 24 అసెంబ్లీ స్థానాలను కేటాయించారు. అయితే అవి ఏ స్థానాలు అన్నది క్లారిటీ లేదు. చిత్తూరు జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, మదనపల్లి స్థానాలను అడుగుతున్నట్టు సమాచారం. అలాగే భారతీయ జనతా పార్టీ కూడా పొత్తులో భాగంగా తిరుపతి, రాజంపేట పార్లమెంటు స్థానాలను అడుగుతోంది. తిరుపతి నుండి మాజీ ఐఏఎస్ అధికారిని రత్నప్రభను రంగంలోకి బిజెపి దించనుంది. గతంలో కూడా ఆమె పోటీ చేశారు. అలాగే రాజంపేట నియోజకవర్గం నుంచి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఎన్నికల బరిలోకి దించడానికి వ్యూహరచన జరిగింది. ఆయన రాజంపేట నుండి విజయం సాధిస్తే, కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలన్న ఆలోచన బిజెపికి ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే భవిష్యత్తులో రాష్ట్ర పార్టీ బాధ్యతలను కూడా కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించే అవకాశం ఉంది. తిరుపతి, శ్రీకాళహస్తితో పాటు మదనపల్లి స్థానాన్ని కూడా బిజెపి ఆశిస్తున్నట్లు సమాచారం. తిరుపతి నుంచి ఆ పార్టీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డిని, శ్రీకాళహస్తి నుంచి ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కోలా ఆనంద్ ను, మదనపల్లి నుంచి ఆ పార్టీ సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డిని రంగంలోకి దించే అవకాశం ఉంది. ఇదివరకు తెలుగుదేశంతో పొత్తులో భాగంగా బిజెపి తిరుపతి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి, విజయం సాధించింది. గతంలో తంబళ్లపల్లి అసెంబ్లీ సీట్లు బిజెపికి కేటాయించినా, అక్కడ గెలవలేకపోయింది. దీంతో ఈ పర్యాయం తంబళ్లపల్లె కాకుండా మదనపల్లి నుంచి నరసింహారెడ్డిని పోటీ చేయించాలనే ఉద్దేశం బిజెపికి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పొత్తులో భాగంగా ఎన్ని సీట్లు బిజెపికి ఇస్తారో వేచి చూడాల్సిందే. శ్రీకాళహస్తి సీటును కోలా ఆనంద్ కోసం బీజేపి గట్టిగా అడుగుతున్నట్లు సమాచారం. పొత్తు ఉంటే కోలా ఆనంద్ కు శ్రీకాళహస్తి టికెట్ ఖాయం అనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.

## చిన్నశేషవాహనంపై
# శ్రీ మురళి కృష్ణుడి అలంకారంలో శ్రీ కల్యాణ శ్రీనివాసుడు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివానమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు శక్రవారం ఉదయం శ్రీనివాసుడు శ్రీ మురళి కృష్ణుడి అలంకారంలో చిన్నశేష వాహనంపై అభయమిచ్చారు. రెండో రోజు ఉదయం శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు ఒక్కరే ఐదు తలలు గల చిన్నశేష వాహనాన్ని అధిష్టించారు. చిన్నశేష వా హనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. కనుక ఈ వాహనం పంచ భూతాత్మకమైన విశ్వానికి, అందులో నివసించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కన్పించే శ్రీవారి ప్రకృతి. విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై దాన్ని నడిపించేశక్తి. స్వామి విశ్వాన్ని రక్షించేవాడు కనుక శేషునిపై తానొక్కడే విహరిస్తాడు. పంచశిరస్సుల చిన్నశేషుని దర్శనం మహాశ్రేయఃప్రదం.

**స్నపన తిరుమంజనం :** ఉదయం 10.30 నుండి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేపట్టారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు శ్రీ మోహన రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# రేపు పల్స్ పోలియో

**- 23 రూట్లలలో 207 పల్స్ పోలియో సెంటర్లు ఏర్పాటు**
**- కమిషనర్ అదితి సింగ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 3 తేదీ నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, ఇందు కోసం ప్రత్యేకంగా పల్స్ పోలియో సెంటర్లను ఏర్పాటు చేశామని నగర పలక సంస్థ కమిషనర్ ఆదితి సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించే పల్స్ పోలియోకి తిరుపతి నగరంలో 23 రూట్లలలో 207 పల్స్ పోలియో సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఏర్పాటు చేస్తున్న సెంటర్లలో పల్స్ పోలియో వేస్తారని, అలాగే 4, 5 తేదిల్లో ప్రతి ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేసుకున్నారా లేదా అని పరిశీలించి, 5 సంవత్సరాలలోపు పిల్లలు పోలియో చుక్కలు వేసుకో కుండా వుంటె వారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకొని తమ ఇంట్లో వున్న ఐదు సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విజయవాడ చీఫ్ ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి శుక్రవారం పెండింగ్ ఫామ్‌ల పురోగతి, తొలగింపులు, ఎపిక్ కార్డుల ముద్రణ, పంపిణీ స్థితి, శిక్షణా కార్యక్రమాలు, ఫిర్యాదులు ప్రతికూల వార్తలు, డిఈఎంపి, జిల్లా కంట్రోల్ రూమ్/సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ నివేదిక నిర్వహణ వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి జిల్లా నోడల్ అధికారుల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా. తిరుపతి కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ, జెసి శుభం బన్సల్, తిరుపతి ఈఆర్ఓ అదితి సింగ్ తదితరులతో కలిసి హాజరై రానున్న సార్వత్రిక ఎన్నికల సన్నద్ధతపై చేపడుతున్న చర్యలపై వివరించారు. విసి అనంతరం కలెక్టర్ ఈఆర్ఓలకు పలు సూచనలు చేస్తూ మాట్లాడుతూ బిఎల్వోలకు ఈవీఎం ట్రైనింగ్, ఎంసిసి తదితర ట్రైనింగ్‌లు షెడ్యుల్ మేరకు పూర్తి కావాలన్నారు. పెండింగ్ క్లెయిమ్ లపై త్వరితగతిన ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 5 నాటికి కనీస వసతులు, మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేసి నివేదిక పంపాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఈఆర్ఓలు కిరణ్‌కుమార్, నిశాంత్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, చంద్రముని, రామ్మోహన్, కోదండ రామిరెడ్డి కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ క్యాంపు ఆఫీసు నుండి జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈ ఓ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ 6,7 అండ్ 8 ఫార్మ్స్ పెండింగ్స్, ఎపిక్ కార్డుల ముద్రణ పంపిణీ స్థితి, నోడల్ ఆఫీసర్లు, వివిధ రకాల టీమ్స్ కు శిక్షణా కార్యక్రమాలు, రాజకీయ పార్టీల నాయకుల ఫిర్యాదులు, వివిధ దిన పత్రిక లలో వచ్చిన ప్రతికూల వార్తలు, జిల్లా కంట్రోల్ రూమ్, సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, నివేదిక నిర్వహణ వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్, జిల్లా నోడల్ ఆఫీసుర్లు నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని, ఎపిక్ కార్డులను జనరేషన్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈనెల 4వ తేదీ నుండి సెక్టర్ ఆఫీసర్లకు, ఎన్నికల వ్యయ మోనటరింగ్ కమిటీలకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డీఆర్డీఏ మీటింగ్ హాల్ నందు ఎలక్షన్స్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేదంజరిగిందని, రాజకీయ పార్టీల నాయకులు చేసిన ఫిర్యాదుల ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలో 6, 7 అండ్ 8 ఫార్మ్స్ పెండింగ్స్ పై వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ కు వివరించారు. చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డి ఆర్ ఓ.బి.పుల్లయ్య, ఎలక్షన్స్ సిబ్బంది ఉమాపతి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## కృష్ణయాదవ్ సేవా తత్పరుడు

**గణేష్ అబద్ధపు ఆరోపణలు మనుకో :**
**నందమూరి ఎన్టీఆర్ అభిమానుల సంఘం నేతలు హితవు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నందమూరి ప్యాచ్ అసోసియేషన్ రాష్ట్ర నేత కృష్ణ యాదవ్ పై కార్పొరేటర్ తమ్ముడు గణేష్ చేసిన ఆరోపణలు అవాస్తవాలని, సేవా తత్పురుడైన కృష్ణ యాదవ్ పై అబద్ధపు ఆరోపణలు మానుకోవాలని గణేష్ కు నందమూరి ఎన్టీఆర్ అభిమానుల సంఘం నాయకులు హేమంత్, నాని హితవు పలికారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అబద్ధపు ఆరోపణలు చేయడం మంచిది కాదని కార్పొరేటర్ గణేష్ కు హెచ్చరించారు. నందమూరి అభిమానులుగా ఏనాడు అభిమానుల టికెట్లను అక్రమంగా అమ్ముకోలేదన్నారు. కృష్ణ యాదవ్ సేవా తత్పరుడని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, కుల దూషణకు పాల్పడ్డారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాకు రాజకీయాలకు సంబంధం లేదని, మేము ఎన్టీఆర్ అభిమానులు గానే ఉంటామని, ఎన్టీఆర్ అభిమాని నాయకుడు కృష్ణ యాదవ్ పై గణేష్ చేసిన వాక్యాలు తట్టుకోలేక మీడియా ముందుకు వచ్చామన్నారు. ఇకనైనా ఒక వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కిరీటి, తులసి, మురళి, బాల పాల్గొన్నారు.

## పెనుమూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన లోకేష్



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలం ఎస్సైగా లోకేష్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు, గతంలో ఇక్కడ పని చేస్తున్న శిక్షణ డిఎస్పి పవన్ కుమార్ శిక్షణ పూర్తి చేసుకొని బదిలీ అయ్యారని, చిత్తూరు విఆర్ నుండి బదలి పై పెనుమూరు ఎస్సైగా లోకేష్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు చోటు ఇవ్వకుండా, శాంతి భద్రతలు పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తూ, మండల ప్రజలతో స్నేహభావంగా పోలీస్ శాఖ కలిసి పని చేస్తుందని తెలిపారు.

## ఆరవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తులసి నాయన పల్లి వద్ద ఉన్నఏపీ ఆదర్శ పాఠశాలలో2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.డి .కె.వి. లత ఒక ప్రకటనలో తెలిపారు. 2024 - 25 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశం పొందగోరే విద్యార్థులు ఓసి, బిసి లు 150/- ఎస్సీ ఎస్టీ లు 75/- రూపాయలు చెల్లించి ఈనెల 31.03.24 వ తేదీ లోపల %www.cse.ap.gov.in% లేదా %apms.ap. gov.in% సైట్ నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశాలు ప్రతిభ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఇవ్వబడతాయని తెలిపారు 21.4.2024 ఆదివారం పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఇతరత్రా విషయాలకు ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో మాజీ డిఆర్డిఓ చైర్మన్ సతీష్ రెడ్డి,తెలంగాణ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, హరి నారాయణ్, మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు లు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.







## చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి

**- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు**
**- టీడీపీ యువనేత పులివర్తి వినీల్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిన్న తరహా పరిశ్రమలు తీసుకొచ్చేందుకు నా తండ్రి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కృష్ణ చేస్తారని పులివర్తి వినీల్ అన్నారు. శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చంద్రగిరి మండలం, ఐతేపల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి జాబితాలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. నిరుద్యోగులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించటం, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించటం, యువతకు మంచి భవిష్యత్తు అందించటం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పులివర్తి వినీల్ అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక వలస పోతున్న యువతరం కోసం పులివర్తి నాని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని చెప్పారు. అలాగే మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం కుప్పం తరహాలో టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ తీసుకువస్తారని అన్నారు. స్వశక్తితో ప్రతి కుటుంబం తలెత్తుకుని జీవించేలా చేయటం కోసం పులివర్తి నాని శ్రమిస్తారని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని అన్నారు. మార్పు కోసం పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## బడి సుధాయాదవ్ పోరాట ఫలితం

- దిగివచ్చిన అధికార యంత్రాంగం
- తుమ్మలగుంట చెరువు సర్వే చేసి బఫర్ జోన్ ఏర్పాటు
- ఆర్డీవో హామీతో ఆమరణ నిరహార దీక్ష విరమణ
- పుదిపట్లలో అంబరాన్నంటిన సంబరాలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట చెరువు అన్యాక్రాంతం పై రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ పుదిపట్లలో ఆమరణ నిరహార దీక్షకు దిగారు. రెండవ రోజైన శుక్రవారం ప్రభుత్వం యంత్రాంగం స్పందించింది. ఆర్డీవో ఆర్డీవో నిశాంత్ రెడ్డి దీక్షా శిబిరం వద్దకు చేరుకుని బడి సుధాయాదవ్ తో చర్చించారు. తుమ్మలగుంట చెరువు పరిస్థితి బడి సుధాయాదవ్ వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ.100 కోట్లు తుడా నిధులు వెచ్చించి ఆధునీకరణ పేరుతో చెరువును సర్వ నాశనం చేశారని ఆరోపించారు. కాంట్రాక్టు పనులు కూడా తన కుమారుడుకి అప్పగించారని కోట్లు రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా చెరువు అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోవాలని కోరినా రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులునట్టించుకోలేదని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. చెరువును రక్షించి. నీటిని మళ్లించాలని ఆర్డీవో ను కోరారు.తుమ్మలగుంట చెరువు రక్షణ కోసం ప్రాణ త్యాగానికి సిద్దంగా ఉన్నానని చెప్పారు. చెరువును సర్వే చేయించి, బఫర్ జోన్ ఏర్పాటు చేయిస్తామని ఆర్డీవో నిశాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం ఆర్డీవో నిశాంత్ రెడ్డి తో కలిసి ఎంపీడీవో రమేష్ బాబు, డిఎస్పీ శరత్ రాజ్ కుమార్, తహశీల్దార్ షేక్ మహబూబ్ చంద్, సిఐ తమీమ్ అహ్మద్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా బడి సుధాయాదవ్ మాట్లాడుతూ నా పోరాటానికి మద్దతు తెలిపిన ప్రజలకు, ప్రజాసంఘాల నాయకులకు, రాజకీయ పార్టీల నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

**పుదిపట్లలో అర్థరాత్రి వైసీపీ నేతలు హైడ్రామా...**

పుదిపట్లలో అర్థరాత్రి వైసీపీ నేతలు హైడ్రామా నడిపారు. పంచాయితీలో అవినీతికి పాల్పడ్డానని అసత్య ఆరోపణలు చేయిస్తూ బయట వ్యక్తులతో క్యాండిల్ ర్యాలీ చేయించారు. దీక్షా శిబిరంకు ఎదురుగా శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నించారు. ఎలాగైనా దీక్ష భగ్నం చేసేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. అవినీతికి పాల్పడి ఉంటే సిబిఐ ఎంక్వైరీ చేయించుకోవచ్చని, అలాగే ఎమ్మెల్యే పై కూడా సిబిఐ ఎంక్వైరీ చేయించాలని డిమాండ్ చేశారు.

**పుదిపట్లలో అంబరాన్నంటిన సంబరాలు...**

ఉద్యమకారుడు బడి సుధాయాదవ్ పోరాటంతో ప్రభుత్వ యంత్రాంగం దిగివచ్చింది. సమస్యకు పరిష్కారం చూపుతామని దీక్ష విరమించాలని అధికారులు కోరారు. దీంతో బడి సుధాయాదవ్ పోరాటం ఫలితాన్ని ఇచ్చిందని గ్రామస్తులు, ఆయన అనుచరులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా మోతతో పుదిపట్ల పంచాయితీ మార్మోగింది. దీక్షా శిబిరం నుంచి బడి సుధాయాదవ్ ర్యాలీగా ఇంటికి చేరుకున్నారు.

## గ్లాసు గుర్తుకి ఓటు వేయండి.. జనసేనను ఆదరించండి

- జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం, రెడ్డి పల్లి పంచాయతీ ఎరమరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా నిర్వహించారు. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది.

5 సంలో గ్రామంలో త్రాగడానికి నీళ్లు ఇవ్వలేదని, సి. సి. రోడ్లు, డ్రైనేజ్ కాలువలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కావలి శివకుమార్, జనసైనికులు రామ్ , సురేంద్ర, అంకయ్య, గురవయ్య, నరేష్, ప్రసాద్, అశ్విన్, అరవింద్ నాయకులు వెంకట రమణ యాదవ్ , నితీష్ కుమార్, నక్కా ప్రసాద్, పేట చంద్ర శేఖర్, తోట,జ్యోతి రామ్, పేట చిరంజీవి, లక్ష్మి , రాజ్య లక్ష్మి,శారద, రాజేష్, సురేష్, హేమంత్ గౌడ్, జనసైనికులు దినేష్, బబ్లూ , బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.



# హంస వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామివారి అభయం



**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజై న శుక్రవారం రాత్రి 7 నుండి హంస వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామివారు తిరుపతి పురవీధుల్లో భక్తుల కు అభయమిచ్చారు. గజరాజులు ముందు నడుస్తుండగా కళాబృందా ల కోలాటాలు, భజనల న దుమ వాహనసేవ కోలాహ లంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూం హారతులు సమర్పి ంచారు. ఆది దంపతులైన స్వామి, అమ్మవార్లు హంస మిథునం(దంపతులు)లా గోచరిస్తారు. వారి వల్లనే అష్టాదశ విద్యలు పరిణమించాయి. పాలను, నీటిని వేరు చేసే వివేకం అలవడింది. కపిలాది యోగీశ్వరుల మానస సరస్సులో హంస జంటగా స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో జి.దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న సంగీత, నృత్య కార్యక్రమాలు**

శ్రీ కపిలేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజైన శుక్రవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల మరియు శ్రీ వెంకటేశ్వర నాదస్వర, డోలు పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిం చిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై నాదస్వర, డోలు కచేరి అలరించింది. ఇందులో శ్రీ కేసన్న, శ్రీ వెంకన్న నాదస్వరంపై, శ్రీ నాగరాజు, శ్రీ చంద్రశేఖర్ డోలుపై అద్భుతంగా లయ విన్యాసం చేశారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకురాలు డా. వంద న, వారి శిష్య బృందం గాత్ర కచేరి వీనులవిందుగా సాగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమా ముద్దుబాల తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ మరో 10 కొత్తషోరూములు ప్రారంభం

MALABAR
GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూ స్..** .ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థలో ఒక్కటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ అంతర్జా తీయ విస్తరణ వ్యూహాలకు అను గుణంగా నూతనంగా మరో పది కొత్త షోరూ ములను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని, ఈనె ల చివరి వరకు షోరూముల సంఖ్యను 350కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుందని మలబార్ గోల్డ్ అండ్ డైమ ండ్ షోరూం హెడ్ రిషీజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో నూతనంగా ఏర్పాటు చేసే షో రూమ్ లో మహారాష్ట్రలో లాతూర్, సతారా, నాగ్పూర్, కర్ణాటకలో కోలార్, వైట్ఫీల్డ్, రాజస్థాన్లో జైపూర్, ఢిల్లీలోని చా ందినీ చౌక్లో, పంజాబ్, పుదుచ్చేరిలో ఈ కొత్త షోరూములు ప్రారం భించనున్నట్లు పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా మార్కెట్ టుది వరల్డ్ అనే చొరవను ప్రవేశపెట్టడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గొప్ప పురోతిని సాధించడం గర్వకరణమని తెలిపారు. రానున్న మూడేళ్లలో మరిన్ని ఉద్యో గావకాలు కల్పించడం ద్వారా తమ ఉద్యోగల సంఖ్యను లక్ష్యకు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**సోమల,మేజర్ న్యూస్:** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తోందని ఎంపీపీ ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని కామిరెడ్డి గారిపల్లెలో సర్పంచ్ శ్రీదేవి,ఎంపీటీసీ కళ్యాణీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 360 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుసుమా మోహన్,ఏఎంసీ చైర్మన్ అరుణా నాగేశ్వరరావు ,వరప్రసాద్, వైద్యాధికారులు సోమశేఖర రెడ్డి,పుష్పకుమారి,విజయలక్ష్మీ,కంటి వైద్య నిపుణులు నరసింహులు,వైఎస్సార్ సీపీ నేతలు నిరంజన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి,బాలక్రష్ణ,పంచాయతీ కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి చేరికలు



**కుప్పం, మేజర్న్యూస్:**కుప్పంలో శుక్రవారం పలువురు కార్యకర్తలు జనసేనలో చేరారు. వీరు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరామన్నారు. శుక్రవారం కుప్పం జనసేన పార్టీ కార్యాలయంలో కుప్పం మున్సిపాలిటీకి చెందిన ప్రేమ్, తబరేష్, సంజయ్, నాగరాజు, శరవణ,అరుణ్ పార్టీలో చేరారని కుప్పం జనసేన పార్టీ సమన్వయకర్త నరేష్ తెలిపారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి నరేష్ పార్టీలోకి ఆహ్వానిం చారు .పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడుపల్లి మండల అధ్యక్షుడు అమీర్ వీర మహిళల నవనీత మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

## నూతన తెప్పలు పనులు పరిశీలన

**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నూతన తెప్పలు పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్, డిఈ ఆదినారాయణ పరిశీలించినారు, ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుడు క్షేత్రంలో నారద పుష్కరిణి, పుష్కరిణిలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం ఉత్సవాన్ని నిర్వహిస్తారు, అయితే ఈ యొక్క తెప్పోత్సవాలు అన్నింటికి టీటీడీ దేవస్థానం నుంచి తెప్పలును తెప్పించుకుని ఉత్సవాన్ని నిర్వహిస్తారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో ధర్మకర్త మండలి ఏర్పాటైన తర్వాత సమావేశంలో తీర్మానం చేసి 27 లక్షలతో స్వామివారికి నూతన తెప్పలు పూర్తి అయింది తెలియజేశారు. అదే విధంగా నూతన తెప్పలును ఇరిగేషన్ అధికారులు కూడా పరిశీలించినారు వచ్చే మహాశివరాత్రి లోపల స్వామి అమ్మవార్లకు దేవస్థానం తరపున నూతన తెప్పలు తయారుచేసి ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం ఉత్సవాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా నూతన తెప్పలు పనులులో నాణ్యత పరిమాణాలులో తగ్గకుండా చూసుకోవాల్సిన దేవస్థానం అధికారులకు సూచించారు. అధికారులు చైర్మన్ సీసీ సు దర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్ శ్రీనివాసులు ఆచారి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన్నియకుల క్షత్రియ టీడీపీ యువత ఆధ్వర్యంలో ఇంటికి కర పత్రాలు పంపిణీ

**కుప్పం, మేజర్న్యూస్:**కుప్పం మండలం, మల్లనూరు పంచాయతీ నాగలమ్మా గుడి గ్రామంలో వన్నియకుల క్షత్రియ యువత, కుల పెద్దలు, యువత తరుపున బూత్ 235లో 19 వ రోజు ఇంటి ఇంటికి కర పత్రాల పంచుతూ రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడుకి లక్ష మెజారిటీ యే లక్ష్యంగా ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోవన్నియ కుల క్షత్రియ నియోజకవర్గ యువత అధ్యక్షులు డి. సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి రామామూర్తి, నియోజకవర్గ సోసియల్ మీడియా కోర్డినేటర్ రాజశేఖర్, కుప్పం మండలం బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్,యూనిట్ ఇంచార్జ్ రామచంద్ర,వన్నియ కుల క్షత్రియ కార్యనిర్వాహక కార్యదర్శి సుభాష్, మల్లనూరు పంచాయతీ పార్టీ ప్రెసిడెంట్ రమేష్, ఎక్స్ ఎంపీటీసీ విభూషణ్, వెంకటప్ప, భూపతి,గుడుపల్లి మండల వన్నియ కుల యువత అధ్యక్షులు వి. సురేష్, ప్రధాన కార్యదర్శి గణేష్ కుమార్, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్,బాబు, ప్రధాననాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నవరత్నాలతో కుటుంబాలభివృద్ధి

**శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** గడపగడపకు మన వైయస్సార్ పార్టీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు గ్రామంలో బియ్యపు మధుసూధన్ రెడ్డికి ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పలికారు,రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని మహిళలు హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి మండల ఇన్చార్జ్ గున్నెరి కిషోర్ రెడ్డి,సర్పంచ్ మోహన ప్రియ, వైస్ సర్పంచ్ గౌరీ, ఎంపీటీసీ పద్మమ్మ, కన్వీనర్ రామయ్య ఆచారి,మునిరత్నం రెడ్డి, మునికృష్ణారెడ్డి, బాలాజీ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,సుబ్రమణ్యం ఆచారి,ఢిల్లీ,పురుషోత్తం రెడ్డి, మురగయ్య,హేమాద్రి, ఆనందయ్య, సుగుణమ్మ, పోలయ్య, సురేంద్ర, సోమశేఖర్ రెడ్డి,మురగా రెడ్డి తదితరులు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కునాటి రమణయ్య యాదవ్,బతిశెట్టి, వైస్ ఎంపీపీ శ్రీను, జనార్ధన్ రెడ్డి, జనార్ధన్ యాదవ్, నాగార్జున రెడ్డి ,మునిరత్నం రెడ్డి, రమేష్,శేఖర్ రెడ్డి, శేఖర్ రాజు,కుమార్ రెడ్డి, అంబేద్కర్ కృష్ణ,రాజశేఖర్ రెడ్డి,మస్తాన్, ఈశ్వర్,గోపి రాయల్, శివయ్య సర్పంచ్, కిరణ్, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, దాము రెడ్డి, శివ, లోకనాథరెడ్డి, చంద్రశేఖర్ పరమాలపల్లి,, రాజేశ్వరమ్మ, సురేఖ, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, రాంబత్తయ్య, మళ్ళీ, సుబ్రహ్మణ్యం, రవి యాదవ్, జయముని, చలమరాజు, తోకల రవిచంద్ర, పురుషోత్తం రెడ్డి, కరిముల్లా,భాస్కర్ రెడ్డి,కేశవరెడ్డి, మై రామాయ,తోకల సుబ్రమణ్యం,సుధ,రాజ,సురేష్, ఈశ్వర ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపోరులో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సూచనలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం తొ ట్టంబేడు మండలం పొయ్య కొత్తూరు గ్రా మం నందు రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్ నేతృత్వంలో ప్రజాపోరు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి అమలు కోసం నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తూ మహిళలు, యువతా, రైతులు, పేదలు ఈ నాలుగు వర్గాల ప్రజల అభివృద్ధి కోసం మోదీ వెనలేని కృషి చేస్తుంటే అందుకు భిన్నంగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దోచుకోవడం దాచుకోవడం అనే నినాదంతో రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలు చేస్తూ రాష్ట్రాన్ని పూర్తిగా గాలికి వదిలేసి, రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసి, 10 ఏండ్లకు అభివృద్ధిని వెనక్కి నెట్టిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని కోలా ఆనంద్ గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు, ప్రోగ్రాం ఇంచార్జ్ ఎస్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, పెద్దపాలెం రవి అచ్చారి, కందాటి సుబ్బరామిరెడ్డి, కందాటి మునిరాజ, కేతినేని బాలాజీ, తల్లం గీత, ఈడూరు సురేష్, పుచ్చకాయల రమేష్ యాదవ్, చొక్కాని రవిచంద్ర, కొప్పల వాసు, కోనేటి అయ్యప్ప, పగడాల ప్రతాప్, తానికొండ్ల భరత్ నాయుడు, డక్కిలి శివ, సజ్జా హరీష్, దొరబాబు, చిరంజీవి, కాశీ రాజనాల, చిత్తుకాటు బాలాజీ, నాని, గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ ఆఫ్ బిజెపి పార్టీ ప్రచారంలో కోలా ఆనంద్ కుమార్

## ప్రత్యేక హెూదా డిక్లరేషన్ సభకు హాజరైన కుప్పం కాంగ్రెస్ నేతలు



**శాంతిపురం మేజర్ న్యూస్:** తిరుపతిలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన న్యాయసాధన సభకు కుప్పం కాంగ్రెస్ పార్టీ నేతలు తరలి వెళ్లారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ కా ర్యక్రమానికి వారు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ప్రత్యేక హెూదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు నినాదంతో తిరుపతిలో శ్రీనివాసుడి దైవ సన్నిధిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గతంలో నరేంద్ర మోడీ ఇదే చోట ప్రత్యేక హెూదా ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు ఇస్తామని చెప్పి మాట తప్పడంతో ఆ మాటను గుర్తు చేస్తూ తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించేందుకు కృషి చేస్తామని న్యాయ సాధన సభ ద్వారా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కుప్పం నుంచి ఆ పార్టీ కాంగ్రెస్ నేతలు కుప్పం నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఎల్ మురుగన్, కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి మునుస్వామి, కుప్పం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ని జాం, శాంతిపురం గుడిపల్లి, రామకుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రప్ప, పార్టీ మండల అధ్యక్షులు గోవిందరాజు, వెంకటేష్, కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, గుడుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మునికుట్టి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ :**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యాదవులు ఆత్మీయ సమావేశం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ యాదవులను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గారిదని, ఎంతో మందిని ఉన్నత అవకాశం కల్పించి ఎన్నో పదవులు ఇచ్చారు. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి జరిగిందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డితోనే అని, మరి నేడు యాదవుల పై దాడులు దౌర్జన్యాలు చేస్తూ వారిని హింసిస్తున్న ఘనత ఒక వైసీపీకే దక్కిందని తెలిపారు, తెలుగుదేశం ప్రభుత్వంలో బి సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో రుణాలను మంజూరు చేసిన ఘనత బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని రాబోయే ఎన్నికలలో వారి ఆశయ సాధన కోసం పనిచేస్తున్న నన్ను మీ అందరి మంచి మనసుతో ఆశీర్వదించాలని కోరారు.



# భూమన అభినయ్ నా కంటే గొప్ప ఆలోచన పరుడు

- భూమన అభినయ్‌ని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుంది
- భూమన అభినయ్‌ని గెలిపించు కోవడం కోసం బలిజ సామాజిక వర్గం ఏక తాటిపైకి రావడం సంతోషంగా ఉంది
- బలిజ కులస్థుల ఆత్మీయ సమావేశంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** భూమన అభినయ్ విజయం ఆకాం క్షించి, బలిజ సామాజిక వర్గమంతా ఏక తాటిపై నిలబడుతున్నందుకు సంతోషంగా ఉంది. శుక్రవారం స్థానిక ఎస్వార్ కన్వెన్షన్ హాల్లో బలిజ కులస్థుల ఆత్మీయ సమావేశంలో అంతా చక్కటి ప్రసంగాలతో మా పై ఉన్న అభిమానాన్ని మరో సారి చాటుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.భూమన అభినయ్ కి మద్ధతుగా నిలబడి, ఎన్నికల్లో ఓట్లు వేసి, గెలిపించండి .ప్రజలంతా కలిసి ఉంటే ఎలా మంచి జరుగుతుందో అనేందుకు తిరుపతి అభివృద్ధి చక్కటి ఉదాహరణ. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి, జగనన్న చొరవ,ఈ రోజు మీ అందరి సహకారంతోనే జరిగింది.తిరుమల అభివృద్ధి కి శ్రీకృష్ణదేవ రాయలు కృషి చేశారు. అందుచేత వారి విగ్రహాన్ని తిరుపతి లో ప్రతిష్టించడం జరిగింది.మంచి ప్రభుత్వం ఉన్న కారణంగానే తిరుపతి అభివృద్ధి సాధ్యమైంది. మరో వైపు కాపులకు కాపు నేస్తం ద్వారా లబ్ధి చేకూరింది.టీటీడీలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేశాం..ప్రతి ఉద్యోగికి మూడు వేల నుంచి ఇరవై వేల రూపాయల వరకు పెంచి శభాష్ అని పించుకున్నాను. శుభ దినాల్లో మీకు మంచి జరగాలన్న ఉద్దేశంతో అలిపిరి వద్ద నిత్యాగ్ని హెూమాన్ని ప్రారంభించాం. స్వామి వారి పాదాల చెంత మంగళ సూత్రాలను ఉంచి, పూజలు నిర్వహించి టీటీడీ ద్వారా విక్రయించే వెసులుబాటు కల్పించాం.ఎస్వీబీసీ కూడా గతంలో టీటీడీ చైర్మన్ గా నా ఆలోచనతో వచ్చిందే. ఇన్ని ఆలోచనలు ఉన్న నా కంటే మన భూమన అభినయ్ ఇంకా గొప్పగా ఆలోచించ గలడు.భూమన అభినయ్ ని ఎమ్మెల్యే గా గెలిపించుకుంటే నా కంటే గొప్పగా ప్రజలకు సేవ చేయగలడనీ తెలియజేశారు.

**బలిజ కులస్థుల మద్దతు భూమన అభినయ్ కే...**

భూమన అభినయ్ కి తిరుపతిలో బలిజ కులస్థులంతా అండగా ఉండాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భూమన అభినయ్ కి బలిజ కులస్థులంతా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని నిర్ణయించారు. గతంలో తమ కులానికే చెందిన ప్రజా ప్రతినిధులు, టీటీడీ చైర్మన్లు కూడా తమకు న్యాయం చేయలేదని, భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ ఆధ్వర్యంలో బలిజ కులస్థులకు న్యాయం చేశారని చెప్పారు. తిరుపతిలో బలిజ సామాజిక వర్గాలను అక్కున చేర్చుకున్న భూమన కుటుంబాన్ని విస్మరించరాదని కోరారు. కాపు నేస్తం ద్వారా తిరుపతిలో రెండువేల మంది బలిజలకు లబ్ధి చేకూర్చారని తెలిపారు. తిరుపతి లో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ప్రతిష్టకు సర్వం తామై భూమన కుటుంబం నిలబడిందన్నారు. గతంలో ప్రజా ప్రతినిధులుగా, టీటీడీ చైర్మన్ గా పనిచేసినవారిలో భూమన మినహా... బలిజ కులస్థులను ఇంతగా ఆదరించిన వారు లేరన్నారు. బలిజ కులస్థులుగా తమపై భూమన కుటుంబం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, భూమన అభినయ్ విజయం కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. గతంలో పనిచేసిన మరెవరూ ఇంత అభివృద్ధి చేయలేదని స్పష్టం చేశారు. కులం కూడు పెట్టదని, గుణమే మంచి చేస్తుందని మరవద్దని గుర్తు చేశారు. కొత్తగా కొంత మంది తమ కుల నేతలు బలిజ కార్డు పట్టుకుని, ఓట్లు దండు కోవడానికి వస్తున్నారని, మఅలాంటి వారిని ఓడించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ పరిధిలోని బలిజలు బలి సంఘాల నేతలు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రసా బసాగా తొట్టంబేడు సర్వసభ్య సమావేశం

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండల సమావేశం మందిరంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసా బసగా జరిగింది. ప్రజా ప్రతినిధులు చెప్పిన ఏ ఒక్క పని కూడా అధికారులు చేయడం లేదని అధికారులపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు చిందులేసారు. పేరుకే సర్పంచులు పెత్తనం అధికారుల ది అన్న చందాగా మండలంలో అధికారులు తీరు నడుస్తుందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా మెగా కంపెని మండలంలో సాగించిన మట్టి దందా అంతా ఇంతా కాదనీ, చెరువులు, పొలాలు, రోడ్లను నాశనం చేశారని సర్పంచ్ లు విమర్శించారు. కాసరం చెరువులో మెగా కంపెని చేపట్టిన తవ్వాకాల్లో బయటపడ్డ ఖనిజపు రాయిని కూడా మెగా వాళు ళ దోచుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు కాలువలు సబ్ కెనాలని కూడా నాయుడుపేట కాలాస్త్రి ప్రధాన రహదారిలో మెగావాళ్ళకి తొత్తులుగా మారి చిన్న చిన్న పైపులు వేసి చేతులు దులిపేసుకున్నారన్నారు.వీరికి ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తొత్తుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి కొంతమందికి నూతన గృహాలు మంజూరు చేయాలని అడిగారు 500 పైగా నూతన గృహాలకు ప్రబ్రోజర్ పంపించారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో 875 జాబ్



కార్డులు ఉన్నాయి. 2,85 వేల పనీ దినాలు కల్పించాము ఎనిమిది కోట్ల నలభై లక్షలు నగదు ఇప్పించాము 100 రోజులు ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించే విధంగా చర్య తీసుకుంటున్నాము. హార్టికల్చర్ కింద వంద ఎకరాలకు ప్లాంటేషన్లు చేయిస్తాము దీని ద్వారా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ ,మునగ, పండ్లు రకాల వ్యవసాయాలకు ముగ్గు చూపుతున్నామని ఏపీవో సుజాత అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉన్నం నిర్మల, వైస్ ఎంపీపీ మల్లికమ్మ ,వైస్ ఎంపీపీ2 గేరటారెడ్డి, తంగేడు పాలెం పిఎసిఎస్ చైర్మన్ మనీ నాయుడు, మండల అధ్యక్షులు వాసుదేవ నాయుడు, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సాధన బహిరంగ సభ దృశ్యాలు

